జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 18 | హైదరాబాద్, నవంబరు 08 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00




## సముద్రంలో పడవ బోల్తా..

### జాలరి గల్లంతు

### విశాఖ జిల్లా పూడిమడక తీరంలో ఘటన

అచ్యుతాపురం (అనకాపల్లి), నవంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: సముద్రంలో వేటకు వెళ్లిన పడవ బోల్తాపడటంతో ఓ జాలరి గల్లంతయ్యాడు. విశాఖ జిల్లా పూడిమడక తీరంలో శనివారం తెల్లవారు జామున ఈ ఘటన జరిగింది. ఇంజన్ లేని బోటులో పూడిమడకకు చెందిన తిక్కల వెంకన్న, మరో ముగ్గురు జాలర్లు సముద్రంలోకి వేటకు వెళ్లారు. కొంత దూరం వెళ్లాక బోటు బోల్తా పడింది. (మిగతా 3లో..)

# కేంద్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోంది

- ఏనుగులు వెళ్తుంటే కుక్కలు అరుస్తాయని ఊరుకున్నా
- బండి సంజయ్ కేంద్రం మెడలు వంచుతారా?
- ధాన్యాన్ని నిల్వ చేసే సామర్థ్యం రాష్ట్రాల దగ్గర లేదు

## మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్:, నవంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ భారతీయ జనతా పార్టీ శాఖ అధినేత బండి సంజయ్ చేస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఘాటుగా స్పందించారు. ఏనుగులు వెళ్తుంటే కుక్కలు అరుస్తున్నాయని ఊరుకున్నానని ఆయన అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా రోజులుగా బండి సంజయ్ అతిగా మాట్లాడుతున్నారు. నాపై వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. బండి సంజయ్ నా స్థాయి కాదు కాబట్టే నేను పట్టించుకోలేదు. ఏనుగులు వెళ్తుంటే కుక్కలు అరుస్తున్నాయని ఊరుకున్నా అని కేసీఆర్ అన్నారు. బండి సంజయ్‌కి బాధ్యత లేదని, రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన చేస్తున్న విమర్శలు పూర్తిగా అర్థరహితమని కేసీఆర్ అన్నారు. వరి కొనుగోళ్లపై కేంద్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోంది. ధాన్యాన్ని నిల్వ చేసే సామర్థ్యం రాష్ట్రాల దగ్గర లేదు. కేంద్ర ప్రభుత్వం కావాలనే మెలికలు పెడుతోంది. బండి సంజయ్ కేంద్రం మెడలు వంచుతారా? ధాన్యం కొంటామని కేంద్రం ఆదేశాలు ఇస్తుందా? గత యాసంగిదే 5 లక్షల టన్నుల ధాన్యం నిల్వ ఉంది. ఈ ఏడాది ఎంత ధాన్యం తీసుకుంటామనే క్లారిటీ ఇవ్వలేదు. ఈ ఏడాది ఎంత ధాన్యం తీసుకుంటామనే క్లారిటీ ఇవ్వలేదు. కోటీ 70 లక్షల టన్నుల ధాన్యం రాబోతోంది అని కేసీఆర్ అన్నారు.

**ప్రభుత్వ చర్యల వల్ల వ్యవసాయ స్థిరీకరణ..**

"యాసంగిలో వరి పంట వేయకుండా ఇతర పంటలు వేయాలని నిన్న వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి చెప్పారు. రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే మంత్రి వివరించారు. కారణం ఏమిటంటే.. కేంద్రం ధాన్యం కొనుగోలు చేయనంటోందని స్పష్టంగా చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రైతుల ఆత్మహత్యలు, వలసలతో రాష్ట్రం కకావికలమైన పరిస్థితి ఉండేది. తెరాస ప్రభుత్వం (మిగతా 3లో..)

## మద్యం దుకాణాల కేటాయింపులో ..

# రిజర్వేషన్లపై తెలంగాణ సర్కార్ మార్గదర్శకాలు




హైదరాబాద్:, నవంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి):లిక్కర్ షాపుల కేటాయింపులో రిజర్వేషన్లపై తెలంగాణ సర్కార్ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఎస్సీ, ఎస్టీ, గౌడ్‌లకు ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ల ప్రకారం షాపులు కేటాయించేందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రకటించింది. కొత్త జిల్లాలను యూనిట్‌గా తీసుకొని కేటాయింపులు చేసేందుకు కలెక్టర్లకు పవర్స్ ఇచ్చింది. ఆయా జిల్లాల్లో ఉన్న షాపులు ఆధారంగా ఈ కేటాయింపులు పూర్తి చేస్తారు. ఈ కేటాయింపుల కోసం కలెక్టర్ నేతృత్వంలో నలుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా.. జిల్లా ఎక్సైజ్ అధికారి, గిరిజన అభివృద్ధి అధికారి, బీసీ సంక్షేమ అధికారి, ఎస్సీ అభివృద్ధి అధికారి ఉంటారు. డ్రా ద్వారా లిక్కర్ షాపుల కేటాయింపు జరగనుంది. ఈ కేటాయింపు ప్రక్రియ మొత్తాన్ని వీడియో షూట్ చేయటం తప్పనిసరి చేస్తూ గవర్నమెంట్ ఆదేశాలు జారీ చేసింది.నూతన పాలసీ ప్రకారం లిక్కర్ షాపుల కేటాయింపుల్లో రిజర్వేషన్లను తెలంగాణ సర్కార్ ఇప్పటికే అనౌన్స్ చేసింది. గౌడ్?లకు 15, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం షాపులు కేటాయిస్తున్నట్లు వెల్లడించింది. జిల్లాల్లో జనాభా ప్రాతిపదికన లాటరీ (మిగతా 3లో..)

## రైతుల పట్ల కేంద్రానిది మొండి వైఖరి: మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్,నవంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి):కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతుల పట్ల మొండి వైఖరి ప్రదర్శిస్తోందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆదివారం సోన్ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సీయం కేసీఆర్ ఎన్నో వినూత్న పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రైతుబంధు, రైతుభీమా, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్ట్ లు నిర్మించారని,దీంతో రాష్ట్రంలో సంవృద్ధిగా పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం వైఖరి వల్ల పండిన పంటను అమ్ముకోని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని చెప్పారు. సీఎం కేసీఆర్ ఢిల్లీ వెళ్ళి కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడినా వారి వైఖరిలో మార్పులేదన్నారు. తమ వద్ద నాలుగైదు ఏండ్లకు సరిపడా ధాన్యం ఉన్నదని, ఈ యాసంగిలో వడ్లు కొనలేమని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) చేతులెత్తేసిందన్నారు.కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల యాసంగి ధాన్యం కొనే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. రైతులు పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరారు. రైతులు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశ్యంతోనే యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తుందని, రైతులు వరికి బదులు వేరు శనగ, పొద్దు తిరుగుడు పువ్వు, సోయాలాంటి ఇతర వాణిజ్య పంటలను సాగు చేయాలని కోరారు.

# అత్యుత్తమ పాలన ముందుంది: నడ్డా




న్యూఢిల్లీ,నవంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ భవిష్యత్తులో మరింత అత్యుత్తమ పాలన అందించేందుకు వీలుగా పార్టీ ఆర్గనైజేషన్ పటిష్టతకు శ్రేణులంతా కృషి చేయాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని ఎన్‌డీఎంసీ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో నడ్డా ప్రారంభోపన్యాసం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆయా రాష్ట్రాల ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వర్చువల్ మీటింగ్ ద్వారా పాల్గొన్నారు. ప్రధాని మోదీ ఎన్‌డీఎంఎస్ కార్యాలయానికి చేరుకోగానే ఛాత్ సంప్రదాయాలతో స్వాగతం పలికిన మహిళలను ఆయన ఆప్యాయంగా పలకరించారు. అనంతరం సభావేదికపై ప్రధానిని తోడ్కొని వచ్చి గజమాల వేయడంతో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో త్వరలో ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించడం తోపాటు పలు తీర్మానాలు ఆమోదించారు. జేపీ నడ్డా తన ప్రసంగంలో ఎన్నికలకు సిద్ధమవుతున్న పంజాబ్‌ను దృష్టిలో ఉంచుకుని మోదీ ప్రభుత్వం(మిగతా 3లో..)

## ముంచెత్తుతున్న భారీ వర్షాలు



చెన్నై,నవంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: ఎడతెరిపి లేని వర్షాలు చెన్నైని కుదిపేస్తున్నాయి. దీంతో సిటీలోని పలు ప్రాంతాలతో పాటు సబర్బన్ ఏరియాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. చెన్నై సిటీకి తాగునీటిని అందిస్తున్న చెంబరబాక్కం, పుజల్ రిజర్వాయర్ గేట్లు తెరవనున్నారు. దీంతో సిటీలో 'ఫ్లడ్ అలర్ట్'ను అధికారులు ఆదివారంనాడు ప్రకటించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు (మిగతా3లో..)



## పెరుగుతున్న 'మేట్టూరు' నీటిమట్టం

చెన్నై,నవంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: డెల్టా జిల్లాలకు నీటి ఆధారమైన మేట్టూరు డ్యాం నీటిమట్టం వేగంగా పెరుగుతూ వస్తోంది. శనివారం ఉదయం 8 గంటలకు 113.59 అడుగుల నుంచి 114.46 అడుగులుగా ఈ డ్యాం నీటిమట్టం పెరిగింది. కావేరి నీటిపరీవాహక ప్రాంతాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శుక్రవారం ఉదయం సెకనుకు 11,772 ఘనపుటడుగుల చొప్పున చేరుతున్న నీటిశాతం శనివారం ఉదయం సెకనుకు 15,740 ఘనపుటడుగులకు పెరిగింది. డ్యాం భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజాపనుల శాఖ ఇంజనీర్లు డ్యాం నుంచి కావేరి డెల్టా సాగు కోసం సెకనుకు 100 ఘనపుటడుగుల నీటిని, తూర్పు, పడమర కాలువ సాగు కోసం సెకనుకు 400 ఘనపుటడుగుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం డ్యాంలో 84.91 టీఎంసీల నీరు నిల్వ ఉన్న నేపథ్యంలో, సాగు కోసం విడుదల చేసే నీటి శాతానికంటే డ్యాంలో అదనంగా నీరు చేరుతుండడంతో నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ వస్తోంది.




# ఓటరుగా నమోదు చేసుకోండి: జిల్లా కలెక్టర్ నిఖిల





వికారాబాద్ బ్యూరో 07 నవంబర్ ప్రజాపాలన : 18 సంవత్సరాలు నిండిన వారందరూ కొత్తగా ఓటరు నమోదు అయ్యేందుకు, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసుకోవాలనుకునే ఓటర్లు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఓటర్ జాబితా పరిశీలకులు ఐఏఎస్ అధికారి చంపాలాల్ తెలిపారు.

ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ నిఖిలతో పాటు రెవిన్యూ అధికారులు, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓటర్ జాబితాలో సవరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 01.01.2022 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఫారం -6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేయించాలని ప్రజా ప్రతినిధులను కోరారు. ముఖ్యంగా యస్సి, యస్టి లను, కళాశాల విద్యార్థులను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని ప్రజా ప్రతినిధులను కోరారు. జాబితాలో చనిపోయిన వారిని, శాశ్వతంగా వలస వెళ్లిన వారిని గుర్తించి ఫారం -7 ద్వారా వారి పేర్లను జాబితాలో నుండి తొలిగించేందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఒకే వ్యక్తి వేరు వేరు రెండు పోలింగ్ స్టేషన్లలో ఓటర్ గా నమోదై ఉంటే ఫారం -8 ద్వారా సారి చేసుకోవాలని తెలియజేసినారు. ఈనెల ఒకటి నుండి 30 వరకు ఈ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చనిపోయిన వారిని తొలగించేందుకు, కొత్త వారిని ఓటురుగా చేర్పించేందుకు ప్రజా నాయకులు సహకరించాలని, ప్రస్తుత ఓటురు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు అక్షేపణలు ఉంటే స్థానిక ఆర్ డి ఓ, తహసీల్దార్లను సంప్రదించాలని తెలిపారు. అవసరమైతే తనకు ఫోన్ నం. 8247329903 కు సంప్రదించాలన్నారు. తప్పులు లేని ఆరోగ్యావంతమైన ఓటురు జాబితా సిద్ధం చేయాలని అధికారులను సూచించారు.

అనంతరం వికారాబాద్ పట్టణం లోని సంగం లక్ష్మిబాయి ఉన్నత పాఠశాలలో, శివారెడ్డిపేట, నెస్కల్ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్ల జాబితాలను పరిశీలించారు. అనంతరము బి ఎల్ వో లు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సెక్రటరీతో మాట్లాడారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ, ఓటర్ల జాబితాల సవరణ తదితర అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిఖిల, జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్,స్వీప్ నోడల్ అధికారి కోటాజి వికారాబాద్ / తాండూరు %=ణూ% లు ఉపేందర్ రెడ్డి, అశోక్ కుమార్, తహసీల్దార్లు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## గుర్రంగూడ లో నూతనంగా ఏర్పడిన బంజారా సంఘం సభ్యులు

బాలాపూర్:నవంబర్7, ప్రజాపాలన ప్రతినిధి: కార్పొరేషన్ లో ప్రతి కుల సంఘాల డెవలప్మెంట్ కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని గుర్రంగుడా కి సంబంధించిన బంజారా సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులను ఎన్నుకొనీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని , ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం,అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారంగా ఏప్పుడు బంజారా సంఘల హరికి అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ప్రతి కుల సంఘాల ను గౌరవిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, నాయకులు గుర్రం సాయికిరణ్ రెడ్డి, అశోక్ , బంజారా సంక్షేమ సంఘం అధ్యక్షుడు లోకేష్, ఉపాధ్యక్షులు సోమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు తమ్మారపు వెంకట కోటయ్య పరామర్శించిన పువ్వాడ నాగేశ్వరరావు



బోనకల్ ,అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందా పురం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు ,తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తమ్మారపు వెంకటయ్య కోటయ్య అనారోగ్యానికి గురికావడంతో ఆయనను సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు అతని స్వగ్రామం గోవిందపురం వచ్చి పరామర్శించడం జరిగింది. అనంతరం అనారోగ్యానికి గురి అయిన వెంకట కోటయ్య తో మాట్లాడి ఆయన యోగ క్షేమాలు తెలుసుకునీ సిపిఐ పార్టీ లో కలిసి పనిచేసిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలలకు హక్కులపై అవగాహన కల్పించడం పతి ఒక్కరి బాధ్యత: జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి



మంచిర్యాల బ్యూరో, నవంబర్ 7, ప్రజాపాలన : బాలలకు హక్కులపై అవగాహన కల్పించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో 2021-22 బాలల దినోత్సవం పురస్కరించుకొని బాలల హక్కుల వారోత్సవాలపై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని, భావి తరాలను కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు బాలల హక్కుల వారోత్స వాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు, బాలల హక్కుల గురించి అవగాహనతో పాటు నేర చరిత, బాల్య వివాహాలు, అమ్మాయి, అబ్బాయి అనే తారతమ్యం, బాల కార్మికులను నిర్మూలనతో పాటు గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్ష లాంటి వాటిపై బాలలకు అవగాహన కల్పించడంలో మీడియా పాత్ర కీలకమైనదని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరిపై బాలల హక్కుల గురించి తెలియజేయాలని, ఇందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ చట్టాల గురించి తెలియ జేయడంతో పాటు జిల్లాలో బాలల పరిరక్షణ యూనిట్ ఉందని తెలిపారు. వ్యక్తిగత బాధ్యతతో పాటు సామాజిక హక్కుగా పిల్లల చట్టాల అమలుపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మంచి సమాజం కోసం అందరు ప్రయత్నం చేయాలని, బాలల హక్కులపై విస్తృత ప్రచారంతో పాటు మారుమూల కుగ్రామాలకు సైతం తెలిసేలా ప్రసార మాధ్యమాల ద్వారా వివరించాలని తెలిపారు. ఆడ పిల్లను చదివిద్దాం - రక్షిద్దాం అనే నినాదంతో మహిళా, శిశు సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన యాప్ను ఆవిష్కరించడంతో పాటు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని తొలి సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఉమాదేవి, బాలల పరిరక్షణ విభాగం అధికారి ఆనంద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అటవీ హక్కు చట్టం ప్రకారం ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టాల పంపిణీ

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్.- 2005 చట్టం ప్రకారం పోడు భూములలో వ్యవసాయ సాగుపై ఆధారపడి జీవిస్తున్న పోడు రైతులకు గ్రామసభల ద్వారా అర్హులను గుర్తించి పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పటేల్ గార్డెన్స్లో జిల్లా అటవీ అధికారి శివాని డొంగ్రె, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అటవీ హక్కుల కమిటీ బృందాల సభ్యులకు పోడు భూములు, రైతుల వివరాల సేకరణ, నమోదుపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 106 హ్యాబిటేషన్లలో 10 / 15 మంది సభ్యులతో అటవీ హక్కుల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోడు భూములలో సాగుపై ఆధారపడి జీవిస్తున్న వారికి ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామసభల ఏర్పాటు సమయంలో 50 శాతం కంటే ఎక్కువగా మెజార్టీ ఉండాలని, ఫారెస్ట్ రైట్ కమిటీ పరిధిలో నిర్వహించు గ్రామసభల్లో నిబంధనల ప్రకారం సభ్యులు ఉండాలని తెలిపారు., మహిళలు, ఎస్.టి. వారు లేని చోట చట్టం మేరకు ప్రత్యామ్నాయం తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ నెల 5వ తేదీ లోగా ఫారెస్ట్ రైట్ కమిటీ ఏర్పాటు చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వేణు, శ్యామలాదేవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది: చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



కొడిమ్యాల, నవంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలం లోని డబ్బు తిమ్మాయిపల్లి, హిమ్మత్ రావుపేట, చింతలపల్లి, సంద్రలపల్లి,తిరుమలాపూర్, సూరంపేట, గంగారం తండా, కోనాపూర్, రాం సాగర్ మరియు పలు గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి పునుగొటి ప్రశాంతి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, పోలు రాజేందర్, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు రోడ్ల శరత్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు , ఎస్ సి సెల్ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్, రైతు బంధు అధ్యక్షులు అంకం రాజేశం, యూత్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,వేణు రావు, రాజు, శేఖర్, రాకేష్, ప్రభుదాస్, అజయ్ రెడ్డి, నరేష్ గౌడ్,రమేష్ దేవరాజం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ లో రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కమిటీ ఎన్నిక

**ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఎస్సై కొండలరావు**



బోనకల్ ,నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రంలో జరగనున్న అమరేసి లింగయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ కమిటీ ఎంపిక కు జరుగుతున్న టోర్నమెంట్ కు ముక్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మరియు బోనకల్ ఎస్సై కొండలరావు లు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి టోర్నమెంట్ ను ప్రారంభించి చారు. అనంతరం కమల్ రాజు మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా రంగంలో బోనకల్లు మండల యువకులను రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడాకారులు గా తీర్చిదిద్దిన అమరేశ్వర లింగయ్య ను అభినందించారు. అంతటి క్రీడాకారులను తీర్చిదిద్దిన లింగయ్య కు ఎల్లప్పుడూ మా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు .టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి హాజరైన బోనకల్ ఎస్ఐ కొండలరావు ను బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ క్రీడాకారుడు టోర్నమెంట్ నిర్వాహకులు అమరేశి లింగయ్య శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీను, మండల కార్యదర్శి మోదు నాగేశ్వరరావు, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, బోనకల్లు మండల మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, ఉపసర్పంచి యార్లగడ్డ రాఘవ, టిఆర్ఎస్ బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండె పని సుధాకర్ రావు, యార్లగడ్డ చిన్న నరసింహ , వెనిగండ్ల మురళి, తన్నీరు రవి, మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టిఆర్ఎస్ నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై మెంబర్ గా రవీందర్ నియామకం



రంగారెడ్డి జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి) :రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై మెంబర్ గా చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన రవీందర్ ను నియామకం అయ్యారు. ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై మెంబర్ రవీందర్ ను ఎమ్మెల్యే శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో %ణజమీా% చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శేరి శివారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజు తదితరులు ఉన్నారు.

## గెట్ ఫిట్ జుంబో డాన్స్ ఫిట్నెస్ స్టూడియోను ప్రారంభించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి వరంగల్ ప్రధాన రహదారిలో విశాల్ మార్ట్ పైన గెట్ ఫిట్ జుంబో మరియు డాన్స్ ఫిట్నెస్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి,స్థానిక 22వ డివిజన్ కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి పాల్గొని జిమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు సింహ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో మనిషి యాంత్రికంగా పనిచేస్తున్నాడని, దీనివల్ల మనిషి రోగాల బారిన పడుతూ ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఇబ్బందులనుండి తప్పించుకోవడానికి గెట్ ఫిట్ జుంబో డాన్స్ ఫిట్నెస్ స్టూడియాను ప్రారంభించామని తెలిపారు.జుంబో డాన్స్ తో వెయిట్ లాస్, శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం కలిగిస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మేడిపల్లి సి ఐ అంజిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకురాలు రాణి సుధాకర్, విక్రమ్ రెడ్డి, పి ఎం సి బిజెపి అధ్యక్షుడు అనిల్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కొత్త రవి గౌడ్, బిజెపి నాయకులు వాసుదేవ రెడ్డి, ఏసూరి యాదగిరి, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, శోభారాణి, ఎస్ బి సుధాకర్,కరుణాకర్ రెడ్డి జైపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఓటు నమోదు కార్యక్రమం

కొందుర్గు /జిల్లెడు చౌదరి గూడెం,నవంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): ఎలక్షన్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు రెండు రెండు రోజులు ఏాటు



ఓటు నమోదు కార్యక్రమం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం 6,7 తేదీలలో నిర్వహించడం జరిగింది తహసిల్దార్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్ ఆర్ ఐ ప్రకాశ్ , బి ఎల్ వో లు వీఆర్ఏలు ఇతర శాఖలకు చెందిన అధికారులు , బూత్ స్థాయి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది జిల్లేడు చౌదరిగూడ, తుమ్మలపల్లి, లచ్చపేట, వనం పల్లి జిల్లెడు చౌదరి గూడెం ,పద్మారం,చేగిరెడ్డిఘనాపూర్ మరియు పలు గ్రామాలలో రెవెన్యూ సహాయకుల ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల్ ఆర్ ఐ ఓటరు నమోదు పై అందరికీ అవగాహన కల్పించారు.


## వాహనాలను సీజ్ చేయవద్దు

**సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర**




రంగారెడ్డి జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి) :డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు, వాహనాల జప్తు విషయంలో ట్రాఫిక్ పోలీసులు హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలను, ప్రొసీడింగ్స్‌ను కచ్చితంగా పాటించాలని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. న్యాయస్థానం నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు సీజ్ చేయొద్దన్నారు. ఈ మేరకు శనివారం కమిషనరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్లో ట్రాఫిక్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో ట్రాఫిక్ ఉన్నతాధికారులు, సిబ్బందితో సీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాలను గణనీయంగా తగ్గించడానికి కృషి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ అవగాహన సమావేశాలు పెంచాలన్నారు. పాదచారుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకొని రోడ్డు దాటేటప్పుడు ట్రాఫిక్ సిబ్బంది వారికి సహకరించాలన్నారు.

## తీగల యాదిరెడ్డి దశదిన కర్మకు కు హాజరైన మంత్రి



బాలాపూర్: నవంబర్7 ప్రజాపాలన ప్రతినిధి : మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తీగల టెన్నిస్ అకాడమీలో రిటైడ్ అడిషనల్ ఎస్పి స్వర్గీయ తీగల యాదిరెడ్డి వైకుంఠ సమారాధన (దిన కర్మ) కు మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై, తీగల యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి కుటుంబసమేతంగా, తీగల కుటుంబ సభ్యులు, కార్పొరేషన్ కార్పొరేటర్స్ గజ్జల రామచంద్ర, టిఆర్ఎస్ నాయకులు దిప్ లాల్ చౌహాన్, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ముంచెత్తుతున్న భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

తరలించాలని కాంచీపురం, తిరువళ్లూరు జిల్లా కలెక్టర్లకు స్టేట్ వాటర్ రిసోర్సెస్ అథారిటీ సూచించింది. శనివారం ఉదయం నుంచి చెన్నై, కాంచీపురంలోని పలు సబర్బన్ ఏరియాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో చాలా ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయ కలిగింది. 2015 నుంచి ఇంత భారీ వర్షాలు సిటీలో చూడలేదని ప్రైవేటు వెదర్ బ్లాగర్స్ చెబుతున్నారు. నవంబర్ 10 వరకూ వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది.

## అత్యుత్తమ పాలన ముందుంది: నడ్డా

(మొదటి పేజీ తరువాయి)

సిక్కుల కోసం చేపట్టిన పలు చర్యలను వివరించారు. 1984 అల్లర్ల నిందితులపై చర్యలు తీసుకునే ప్రక్రియను వేగవంతం చేశారని చెప్పారు. కోవిడ్ మహమ్మారి సమయంలో మోదీ సమర్థ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, 100 కోట్ల వ్యాక్సినేషన్ అందించడంతో పాటు, 80 కోట్ల మంది ప్రజలు ఉచిత ఆహారధాన్యాలను పంపిణీ చేసినట్టు చెప్పారు. మానవాళి చరిత్రలోనే ఇది చాలా పెద్ద ఫుడ్ ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు.

పశ్చిమబెంగాల్‌లో 2014లో జరిగిన లోక్‌సభ, 2016లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను 2019 లోక్‌సభ, 2021 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చినప్పుడు బీజేపీ ఓట్ షేర్ పెరిగిందని, బెంగాల్‌లో పార్టీ పెరుగుదల గణనీయంగా ఉందని అన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి మొత్తం 10.40 లక్షల పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.

**రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టిన యోగి**

కాగా, పార్టీ రాజకీయ తీర్మానాన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ సమావేశంలో ప్రవేశపెట్టారు. సంతాప తీర్మానాన్ని జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ చదివి వినిపించారు. పార్టీ రాజ్యాంగం ప్రకారం మూడు నెలలకు ఒకసారి బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశం జరగాల్సి ఉంది. గత ఏడాది కోవిడ్ సంక్షోభం తలెత్తిన అనంతరం బీజేపీ జాతీయ కార్యవర్గం సమావేశం కావడం ఇదే మొదటి సారి.

## సముద్రంలో పడవ బోల్తా..

(మొదటి పేజీ తరువాయి)

వీరిలో తిక్కల వెంకన్న (50) గల్లంతయ్యాడు. మిగిలిన ముగ్గురూ బోటును తిరగేసి వెంకన్న కోసం గాలించారు. అయినా జాడ కానరాకపోవడంతో ఒడ్డుకు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వేటకు వెళ్లిన వారిలో వెంకన్నతో పాటు అతని కుమారుడు రాజు కూడా బోటులో ఉన్నాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఉపేంద్ర చెప్పారు.

## కేంద్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడిన తర్వాత స్థిరమైన లక్ష్యంతో, నిర్ణయాత్మక పద్ధతిలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం బలమైన అడుగులు వేసింది. ఆ ప్రక్రియలో మొదటి దశగా భూగర్భ జలాలను పెంచేందుకు మిషన్ కాకతీయలో భాగంగా చెరువులను అభివృద్ధి చేశాం. ఆ తర్వాత నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేశాం. ఆ తర్వాత ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు పథకం ద్వారా ఎకరానికి రూ.10వేలు ఇచ్చాం. చిన్న రైతులు చనిపోతే ఆ కుటుంబాలు రోడ్డున పడతాయని రూ.1,400 కోట్లు వెచ్చించి.. రైతు బీమా పథకం ద్వారా రైతుల ప్రీమియం కూడా చెల్లిస్తున్నాం. విత్తనాలు కూడా దొరికేవి కావు, కల్తీ విత్తనాలు అమ్మేవారు. కేంద్రంతో పోరాడి, ఒప్పించి కల్తీ విత్తనాలు అమ్మేవారిపై పీడీ యాక్టు తెచ్చాం. ఎరువులు దొరికేవి కావు. పోలీస్ స్టేషన్‌లలో పెట్టి ఎరువులు అమ్మిన సందర్భాలు ఉన్నాయి. అప్పటికీ ఇప్పటికీ ఎరువుల వినియోగం 3 రెట్లు పెరిగింది. అయినా, ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువుల కొరత లేకుండా చేశాం. ఇలా అనేక చర్యలు చేపట్టాం. దీంతో అద్భుతమైన వ్యవసాయ స్థిరీకరణ జరిగింది. కరోనా విపత్తు కాలంలో నెలల తరబడి రాష్ట్రంలో పండిన ధాన్యం సంపూర్ణంగా కొనుగోలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ" అని కేసీఆర్ అన్నారు.

## మద్యం దుకాణాల కేటాయింపులో ..
## రిజర్వేషన్లపై తెలంగాణ సర్కార్ మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా షాపుల కేటాయింపులు చేయనున్నట్లు పేర్కొంది. దరఖాస్తు రుసుము గతంలో మాదిరిగానే రూ.2 లక్షలుగా సర్కార్ నిర్ణయించింది. షాపుల కేటాయింపుల్లో పాత స్లాబులే కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే వివరించింది. లైసెన్స్‌లు పొందిన వారు సంవత్సరానికి ఒకసారి నిర్దేశించిన లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. 5 వేల జనాభా వరకు 50 లక్షలు, 5 వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 50 వేల నుంచి లక్ష వరకు జనాభా ఉంటే 60 లక్షలు లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. లక్ష నుంచి 5 లక్షల వరకు జనాభా ఉంటే 65 లక్షలు, 5 లక్షల నుంచి 20 లక్షలు వరకు జనాభా ఉంటే రూ.85 లక్షలు, 20 లక్షలకు మించి జనాభా ఉన్న ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజు కోటి పది లక్షలుగా ఫిక్స్ చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఐదుగురిని అపహరించిన మావోయిస్టులు



దుమ్ముగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దులోని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కుంట బ్లాక్ పరిధి బేటర్ గ్రామానికి చెందిన ఐదుగురు గ్రామస్థులను మావోయిస్టులు అపహరించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సాయుధులై గ్రామంలోకి వచ్చిన మావోయిస్టులు శుక్రవారం నలుగురిని, శనివారం మరొకరిని అపహరించినట్టు ఆదివారం ప్రచారం జరిగింది. వారు అపహరణకు గురై మూడు రోజులు గడుస్తున్నా వారి జాడ తెలవకపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అపహరణకు గురైన వారికి ఎటువంటి హాని తలపెట్టకుండా విడిచి పెట్టాలని సర్వ ఆదివాసీ సమాజ్ నేతలు మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. కాగా మావోయిస్టులు గ్రామస్థులను తమ సమావేశాలకు తీసుకెళ్లారా, లేక ఏదైనా ఉద్దేశంతో అపహరించారా అనేది తీవ్ర చర్చనీయాంశమైంది.

# మటన్ షాపుపై ఆ సార్ కి మక్కువ.. కుస్తంత ఎక్కువే!

### ఒక ప్రక్క దేవాలయం మరోపక్క దేవాలయం లాంటి వైద్యశాల
### మామూళ్ళ మత్తులో కళ్ళు తెరవని అధికారులు
### నన్నేమీ చేయలేరు.... మీకు దిక్కున్నచోట చెప్పుకోండి




విజయవాడ,నవంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: మహానగరం అందులో సాక్షాత్తు దుర్గమ్మ సన్నిధానం కు చేరువలో అనేకమైన దేవాలయాలు ఉన్నాయి ఇటువంటి పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు గాని, బహిరంగా మాంసం దుకాణం ద్వారా క్రయ విక్రయులు జరుపటం చాలా దారుణం అందులో చట్టప్రకారం తప్పు కూడా కానీ ఎందుకనో మన విజయవాడ మున్సిపల్ అధికారు లకు మాత్రం ఇవేమి పట్టవు అంట మామూళ్లు ఇస్తే గుడి అని లేదు బడి అని ఉండదు ఎటువంటి అసాంఘిక వ్యాపారం కు అయినా ఇట్టే అనుమతులు ఇచ్చేస్తారు ఇదే తరహాలోనే కొత్త పేట బ్రాహ్మణ వీధి,52 డివిజన్ లోని బాయ పంపుల సెంటర్ దగ్గర గల పంచ ముఖ ఆంజనేయ స్వామి దేవాల యం కు అనుకోని మాంసం దుకాణం ఉండటం స్థానికులను, దేవాలయం కు వచ్చే భక్తులను, మరోపక్క అనారోగ్య సమస్యలతో వైద్యాశాలకు వచ్చే రోగులకు అసౌక ర్యాన్ని, అగ్రహాన్ని తెచ్చిపె డుతుంది.బ్రాహ్మణ వీధి కి కూత వేటు దూరంలోనే చేపలు, చికెన్, మటన్ మాంసంలు విక్రయించే మార్కెట్ ఉన్నప్పటికి స్థానికంగా మాంసం దుకాణం నిర్వహించడం అందులో మాంసం షాపు కి ముందు పంచముఖ ఆంజనేయం స్వామి దేవాలయం, వెనుక కాశీ అన్నపూర్ణ దేవి అమ్మవారి దేవాల యం, ఒక ప్రక్క హాస్పిటల్, మరో ప్రక్కన మందులు షాపు ఇదండి ఇంతలా ప్రజలను, రోగులను, దేవాలయం కు వచ్చే భక్తులను ఇబ్బంది పెడుతున్నా మన మున్సిప ల్ అధికారులకు అందులో శానిటర్ ఇన్స్పెక్టర్ సారు కు మాత్రం ఇవేమి పట్టవంట .ఎందుకంటే మటన్ షాప్ కి దేవాలయం కు 20 అడుగు లు దూరం ఉందిగా అందుకనే మాంసం దుకాణం అనుమతి రద్దు చేయటం కుదరదు అని జవాబు చెప్తున్నారు .మన శానిటర్ ఇన్స్పెక్టర్ సారు. ఇదేమిటి అని ఎవరైనా ప్రశ్నించ్చారో ఇక సార్ కి చిర్రేతుకోస్తుంది వెంటనే మున్సిపల్ కమిషనర్ కి కాకపోతే ముఖ్య మంత్రి కి చెప్పుకో లేకపోతే మీకు దిక్కున్నచోట చెప్పుకో అని చిందులు తొక్కుతారు అంట మన సార్ అని ఎవరో చెప్పుకోవటం కాదు సాక్ష్యాత్తు 52వ డివిజన్ స్థానికులే చెప్పుకుంటున్నారు. దీనిని బట్టి మటన్ షాపు యజమానికి స్థానికం గా విధులు నిర్వహిస్తున్న శానిటర్ ఇన్స్పెక్టర్ కి మంచి సంబంధాలే ఉ న్నట్టు ఉన్నాయి. కార్తీక మాసంలో దేవాలయాలకు భక్తులు తాకిడి ఎక్కువగానే ఉంటుంది ఈ విషయా న్ని గ్రహించి సత్వరమే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి భక్తులను, ప్రజలను ఇబ్బందులు పెడుతూ అసౌకర్యానికి గురిచేస్తున్న ఈ మాంసం దుకాణం యజమాని పై చర్యలు తీసుకొని, వెంటనే దుకాణం ను స్థానిక మాంసం మార్కెట్ కి తరలించాలి అని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంలో కదం తొక్కిన జిల్లా ఎస్పీ

**పోలీస్ అధికారులతో కలిసి మచిలీపట్నం రైల్వే స్టేషన్లో ముమ్మర తనిఖీలు**

**మత్తు పదార్థాలను ఎరగా వేసి యువత భవిష్యత్తు తో ఆడుకుంటే సహించేది లేదు**

**ఎస్పీ ఆదేశాల పై జిల్లావ్యాప్తంగా జల్లెడ పడుతున్న కృష్ణా జిల్లా పోలీసు యంత్రాంగం**



మచిలీపట్నం,నవంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: క్షణికానందం కోసం నూరేళ్ల జీవితాన్ని పణంగా పెడుతూ ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి, చేజేతుల వారి భవిష్యత్తును కాల రాసుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాలు, గుట్కా, వంటి వాటిని కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులపై గౌరవనీయ రాష్ట్ర డిజిపి శ్రీ గౌతమ్ సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల పై జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపీఎస్ స్వయంగా రంగంలోకి దిగి గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిరోధించడానికి మచిలీపట్నం లోని ప్రధాన రైల్వే స్టేషన్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.స్థానిక పోలీసులు, రైల్వే పోలీసులు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తో ముమ్మరంగా రైల్వేస్టేషన్ పరిసరప్రాంతాలు, పార్సెల్ సర్వీస్ సెంటర్స్, సరుకు రవాణా చేసే గూడ్స్ రైల్ భోగి లను, పాసింజర్ బోగీలను, అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్ అణువణువునా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ గంజాయి, ప్రభుత్వ నిషేధిత ఉత్పత్తులు, పేలుడు పదార్థాల రవాణా వంటి వాటిని అరికట్టడం కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలు స్థానిక మరియు రైల్వే పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తో కలిపి చేయడం జరిగింది. ఇకపై ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, పార్సెల్ సర్వీస్ సెంటర్స్ ప్రతిచోటా జరుగుతాయని ఏదైనా ప్రాంతంలో అనుమానాస్పదంగా ఏదైనా తారసపడితే వెంటనే కంట్రోల్ రూమ్, డయల్-100 కు సమాచారం అందించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని తెలుపుతూ, జిల్లావ్యాప్తంగా ఈ తనిఖీలు నిర్వహించబడుతున్నాయి అని, గడిచిన మూడు రోజుల కాలంగా నిర్వహించిన తనిఖీల్లో 16 గంజాయి కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైతే ఉన్నారు వారి యొక్క వేలిముద్రలను సేకరించి నేరచరిత్ర ఏమైనా ఉందేమో పరిశీలించడం జరుగుతుందని, తెలిపారు.

## బెంజి సర్కిల్ రెండో ఫ్లైఓవర్‌పై ట్రయల్ రన్ సక్సెస్



విజయవాడ నవంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ అభివృద్ధి లో బాగంగా బెంజి సర్కిల్ వద్ద నిర్మించిన రెండో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. దీంతో అధికారులు శనివారం ఫ్లైఓవర్‌పై నుంచి వాహనాలను వదిలి విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించారు. రామవరప్పాడు వైపు వెళ్లే వాహనాలు స్క్రూబ్రిడ్జి వద్ద ఫ్లైఓవర్ పైకి వెళ్లి వినాయక థియేటర్ సమీపంలో జాతీయ రహదారిపైకి దిగుతాయి. బెంజి సర్కిల్‌తోపాటు నిర్మలా కాన్వెంట్ జంక్షన్, రమేష్ ఆస్పత్రి జంక్షన్‌లను కలుపుతూ రూ.90 కోట్ల ఖర్చుతో రెండో ఫ్లైఓవర్‌ను నిర్మించారు. కేంద్ర ప్రభుత్వం చొరవతో మొదటి ఫ్లైఓవర్ కంటే రెండో ఫ్లైఓవర్ ఏడాదిలోపే నిర్మాణ పనులను పూర్తి చేసుకోవడం విశేషం. మొదటి ఫ్లైఓవర్ టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమై నాలుగేళ్లకు కానీ పూర్తి కాలేదు. కాగా, ప్రస్తుతం బెంజి సర్కిల్, నిర్మలా కాన్వెంట్, రమేష్ ఆస్పత్రి జంక్షన్‌ల వద్ద ఓవైపే ఫ్లైఓవర్ ఉండటంతో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ప్రస్తుతం రెండో ఫ్లైఓవర్ కూడా అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. విజయవాడ ప్రజల కు ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి కలుగుతుంది.

APPAREL soch EST. 2005

## పండుగ కలెక్షన్ విడుదల చేసిన సోచ్


విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : దసరా పండుగ సీజన్ కోసం సరికొత్త, ప్రకాశవంతమైన కలెక్షన్స్ ను సోచ్ మార్కెట్లోకి విడుదల చేసింది. నూతన కలెక్షన్ లో సిల్క్, సిల్క్ బ్లెండ్, ముస్లిన్స్, చందేరీ, జార్జెట్ వంటి ఫ్యాబ్రికస్ తో రూపొందించిన నూతనతరం వస్త్రాలు ఉన్నట్లు పండుగ కలెక్షన్ ఆవిష్కరణ సందర్భంగా సోచ్ సీఈవో వినయ్ చట్లానీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కలెక్షన్ లో సల్వార్ సూట్లు, డ్రెస్ గౌన్లు, కుర్తీసూట్లు, లేయర్డ్ కుర్తాలు, చీరలు, హెవీ దుపట్టాలు వంటివి ఉన్నాయి. వైవిధ్యమైన ఈ కలెక్షన్ విస్తృతశ్రేణి రంగుల్లో లభ్యమవుతాయని తెలిపారు. నూతన కలెక్షన్ తో విస్తృతశ్రేణి రంగులు, ఆకర్షణీయమైన ప్రింట్లతో వైవిధ్యమైన డిజైన్లను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఆధునిక, క్లాసిక్ ఫ్యాషన్ల సమ్మేళనంలా సోచ్ నూతన కలెక్షన్ ఉంటుందన్నారు.


bahujan bazaar బహుజన్ బజార్ bahujan bazaar
WWW.bahujanbazaar.in

మిత్రులందరికీ జై భీం


మన పోరాట యోధురాలు ఝల్కారీబాయి చరిత్రను వక్రీకరించి ఝాన్సీ లక్ష్మీబాయి మన చేత చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనికి కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరిలో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజన వాదం వెనకబడి ఉన్న విషయం కూడా మనందరికీ తెలుసు.

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు ఆర్డర్ చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం పుస్తకాలను కొనండి చదవండి హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.



OPEN 24/7

బహుజన్ బజార్



లాభాలు

- అన్ని ప్రాంతాలు తిరగకుండా ఇంటి నుండి కోరుకున్న పుస్తకాన్ని ఇంటి వద్దకు తెప్పించుకోవడం సులువవుతుంది తద్వారా సమయం డబ్బు ఆదా అవుతుంది
- మనవాళ్లు బహుజన చరిత్ర తెలుసుకోవడం బహుజన అభివృద్ధికి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో తగిన విధంగా అవగాహనకు అవకాశం ఉంటుంది
- బహుజనులకు సంబంధించిన రచయితలు ఎవరెవరు ఎక్కడ ఉన్నారు ఏమేమి రచనలు చేశారు సులభంగా ఒకే చోట తెలుస్తుంది
- బహుజన రచయితలు ఆర్థికంగా బలపడటం వల్ల పరిశోధనాత్మక పరిశోధనాత్మక అభివృద్ధి (Reserch and Development) సాధ్యం అవుతుంది

ఉచితం : రూ.1000/- లతో సభ్యత్వం తీసుకున్న వారికి సంవత్సర కాలంలో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం?
రూ. 500/- లకు పైన కొనుగోలు చేసే పుస్తకాలపై కూడా రవాణా ఖర్చులు ఉచితం
ప్రతి ఒక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హాస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి బహుజన అభివృద్ధి కి తోడ్పడండి

జై భీం ,జై ఫూలే, జై బహుజన

డాక్టర్ కె.శివ భాగ్యరావు బహుజన IRS-VRS
చైర్మన్ స్నేహ గ్రూప్

# ప్రజాపాలన


## సంపాదకీయం

సోమవారం 08, నవంబరు 2021

## నిరంతర ఉత్తేజం అక్టోబర్ మహా విప్లవం

వర్గ దోపిడీ లేకపోతే ప్రజలు ఏం సాధించగలరో సోవియట్ యూనియన్ సాధించిన ఘన విజయాలు నిరూపించాయి. సోవియట్ రాజ్యం భూస్వామ్య వ్యవస్థను రద్దు చేసింది. దాని స్థానంలో పేద రైతులు, వ్యవసాయ కార్మికులు భాగస్వాములుగా ఉండే సహకార వ్యవసాయం, ఉమ్మడి వ్యవసాయం స్థాపించింది. 1965 వరకు సోవియట్ యూనియన్ ప్రపంచంలోనే అత్యధిక తలసరి ఆర్థిక అభివృద్ధి నమోదు చేసుకుంది. ఇది జపాన్ కంటే ఎక్కువ. కొద్ది సంవత్సరాల్లోనే నిరక్షరాస్యతను రూపుమాపింది. 15 సంవత్సరాల వరకు ఉచిత నిర్బంధ విద్యను ప్రవేశపెట్టింది. విప్లవం పూర్తయిన వెంటనే పౌరులందరికీ ఉచిత ఆరోగ్య పథకాన్ని ప్రారంభించింది. విప్లవం వచ్చిన పదేళ్ల లోపే సంపూర్ణ ఉద్యోగిత సాధించబడింది.అక్టోబర్ మహా విప్లవం 'ప్రపంచాన్ని కుదిపేసి' వందేళ్లయింది. ప్రపంచ గమనాన్ని మార్చిన ఆ విప్లవం నేటికీ ప్రపంచ కార్మిక వర్గాన్ని ఉత్తేజపరుస్తూనే ఉంది. కార్మిక వర్గంపై నయా ఉదారవాద విధానాల దాడి తీవ్రమైన నేటి దశలో ఆ విప్లవ ప్రాశస్త్యం మరింత పెరిగింది.ఈ విప్లవం మొదటిసారిగా కార్మికవర్గ నాయకత్వంలో రైతాంగాన్ని ఇతర అనేక తరగతుల శ్రమజీవులను సంఘటితం చేసుకుని, వర్గ దోపిడీ రహిత కొత్త సమాజాన్ని స్థాపించింది. చరిత్రలో మొదటిసారిగా కార్మిక వర్గం, రైతాంగం దోపిడీకి గురవుతున్న తరగతులను కలుపుకుని, దోపిడీ చేస్తున్న పాలక వర్గాన్ని పడగొట్టింది. 'అన్ని అధికారాలు సోవియట్లకే' అనే బోల్షివిక్ పార్టీ పిలుపుతో సోవియట్ కార్మికవర్గం, రైతాంగం, సైనికులు 1917 నవంబర్ 7న (అప్పుడు వారి క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ 25న)...ఆ నాటి రష్యా రాజధాని పెట్రోగ్రాడ్‌ని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఆ తరువాత రష్యా లోని ఇతర నగరాలన్నీ ఒక దాని తరువాత ఒకటి, చివరికి రష్యా అంతా కార్మికుల వశమైంది.వర్గ దోపిడీ లేకపోతే ప్రజలు ఏం సాధించగలరో సోవియట్ యూనియన్ సాధించిన ఘన విజయాలు నిరూపించాయి. సోవియట్ రాజ్యం భూస్వామ్య వ్యవస్థను రద్దు చేసింది. దాని స్థానంలో పేద రైతులు, వ్యవసాయ కార్మికులు భాగస్వాములుగా ఉండే సహకార వ్యవసాయం, ఉమ్మడి వ్యవసాయం స్థాపించింది. 1965 వరకు సోవియట్ యూనియన్ ప్రపంచంలోనే అత్యధిక తలసరి ఆర్థిక అభివృద్ధి నమోదు చేసుకుంది. ఇది జపాన్ కంటే ఎక్కువ. కొద్ది సంవత్సరాల్లోనే నిరక్షరాస్యతను రూపుమాపింది. 15 సంవత్సరాల వరకు ఉచిత నిర్బంధ విద్యను ప్రవేశపెట్టింది. విప్లవం పూర్తయిన వెంటనే పౌరులందరికీ ఉచిత ఆరోగ్య పథకాన్ని ప్రారంభించింది. 1936 కల్లా, అంటే విప్లవం వచ్చిన పదేళ్ల లోపే సంపూర్ణ ఉద్యోగిత సాధించబడింది. శైశవ దశలో ఉన్న సోవియట్ యూనియన్ 1918లో మొదటి ప్రపంచ యుద్ధం తరువాత వచ్చిన ఇన్ఫ్లూయెంజా మహమ్మారి వ్యాప్తిని సమర్ధవంతంగా అరికట్టింది. సోషలిస్టు రాజ్యం పాస్ చేసిన డిక్రీల్లో ఒకటి ఉచిత ఆరోగ్య రక్షణ. ప్రజారోగ్యాన్ని పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్న హామీ. ఈనాడు కోవిడ్ మహమ్మారి దాపురించిన కాలంలో, ప్రజలు పడుతున్న అష్టకష్టాలు, ఉద్యోగాలు ఊడిపోవడం, నిరుద్యోగం పెరగడం, ఇతర అనేక ఆర్థిక సమస్యలతో పోల్చి చూస్తే ఆనాటి శైశవదశలో ఉన్న సోవియట్ యూనియన్ సాధించిన విజయాలు ఎంత ఘనమైనవో అర్ధమవుతుంది. రష్యన్ విప్లవం విజయవంతం కాగానే అక్కడ మహిళలకి ఓటు హక్కు ఇవ్వబడింది. ఈనాడు ప్రజాస్వామ్య దేశాలుగా చెప్పు కుంటున్న అనేక దేశాల్లో మహిళలకు ఓటుహక్కు రావడానికి చాలాకాలం పట్టింది. సోవియట్ యూనియన్ పని హక్కును ప్రాథమిక హక్కుగా చేసి, పనిని ప్రతి పౌరునికి గ్యారంటీ చేసింది. మౌలిక సేవల అభివృద్ధి, ఇళ్ళు, రోడ్లు, అడవుల పెంపడం, గ్రామీణ విద్యుదీకరణ మొదలైన వాటిపై శ్రద్ధ పెట్టింది. విద్యుత్, నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు కలిగిన ఇళ్లను కార్మికులకు వారి వేతనంలో 4-5 శాతానికి అందుబాటు లోకి తెచ్చింది. రవాణాను అతి తక్కువ ధరకు సమకూర్చింది. కార్మికులందరికీ పెన్షన్ గ్యారంటీ చేశారు. కార్మికుల ఆరోగ్యానికీ, ఉల్లాసానికీ ప్రాధాన్యత ఇవ్వబడింది. కార్మికుల కోసం దేశ వ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాలు, ఆట స్థలాలు, విశ్రాంత విహారాలు నిర్మించబడ్డాయి. ఇటువంటివి ఇదివరకటి రోజుల్లో ధనికులకు మాత్రమే అందుబాటులో ఉండేవి. అన్ని పరిశ్రమల్లో వారంలో 5 రోజుల పని అమలు చేయబడింది. అపాయకరమైన పరిశ్రమల్లో రోజుకి 7 గంటలకు పని పరిమితం చేయబడింది. శ్రామిక మహిళలకు పురుషులతో సమానంగా వేతనాలు ఇవ్వబడ్డాయి. ప్రసూతి ప్రయోజనాలు అందించబడ్డాయి. పని ప్రదేశాల్లో పసిపిల్లల రక్షణ కోసం క్రష్‌లు ఏర్పాటు తప్పనిసరి చేయబడింది. కార్మిక వర్గ రాజ్యం ఏర్పడి, కార్మిక ప్రయోజనాల కోసం అది చేపడుతున్న చర్యల ప్రభావం ప్రపంచంలోని అన్ని దేశాలపై పడింది. సోషలిస్టు భావాలు వ్యాపించకుండా నిరోధించడానికి కార్మికుల సమస్యలపై అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలు దృష్టిపెట్టసాగాయి. అందులో భాగంగానే 1919లో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.ఎల్.ఓ)ను ఏర్పాటు చేశారు.అక్టోబర్ విప్లవం, తక్కువ కాలంలో కార్మికుల జీవన స్థితిగతుల్లో అది తీసుకొచ్చిన అద్భుత పురోగతి...మన దేశంతో సహా ప్రపంచం లోని అనేక దేశాలను ఉత్తేజపరిచింది. విప్లవ దృక్పథంతో కార్మిక వర్గ సంఘాలు ఏర్పాటు చేయాలనే ప్రయత్నాలు మొదలయి అవి మొదటిసారిగా 1920లో అఖిల భారత కార్మిక సంఘ కేంద్రం ఏర్పాటుకు దారి తీశాయి. దోపిడీ రహిత సమాజం స్థాపించుకోడానికి వీలవుతుందనే ఆశతో కార్మిక వర్గం బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా జరిగిన స్వతంత్ర పోరాటంలో చురుగ్గా పాల్గొంది.ఆనాడు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో స్వాతంత్ర్యం కోసం జరుగుతున్న పోరాటాలకు అక్టోబర్ విప్లవం గొప్ప ఊపునిచ్చింది. భగత్ సింగ్, ఆయన సహచరులతో సహా మన దేశ స్వాతంత్ర్య పోరాట యోధులు విచారణను ఎదుర్కొంటున్న కోర్టు నుండే 'లెనిన్ జయంతి'కి అభినందన సందేశాలు పంపించారు. జాతీయ విముక్తి పోరాటాలకు సోవియట్ యూనియన్ హృదయపూర్వక మద్దతు ప్రకటించింది. రెండో ప్రపంచ యుద్ధంలో ఫాసిజాన్ని ఓడించేందుకు, ఫాసిజం కోరల నుండి ప్రపంచాన్ని రక్షించేందుకు రెండు కోట్ల మంది ప్రజల, సైనికుల ప్రాణాలను ఒడ్డిన సోవియట్ విశిష్ట పాత్రను ఎన్నటికీ మరువలేం. శాస్త్రీయ మార్క్సిస్టు లెనినిస్టు అవగాహన ఆధారంగా దోపిడీ రహిత సమాజాన్ని స్థాపించడానికి అక్టోబర్ విప్లవం విజయ వంతంగా సాగిన మొదటి ప్రయోగం. కార్మిక రాజ్యం సోషలిజం నిర్మాణాన్ని ప్రారంభించక ముందే సామ్రాజ్యవాద దేశాలు దాని పీక నులమసాగాయి. సామ్రాజ్యవాదుల మద్దతుతో పెరిగిన ప్రతీఘాత విప్లవ శక్తులను అణచడానికి సోవియట్ యూనియన్ లోని ఎర్ర సైన్యానికి నాలుగు సంవత్సరాలు పట్టింది. ఆ తర్వాత సోషలిస్టు వ్యవస్థలో దేశం నలుదిశలా అభివృద్ధి చెందింది. త్వరితగతిన అమెరికాతో అన్ని రంగాల్లో పోటీ పడే స్థాయికి ఎదిగింది. అయితే, కార్మిక వర్గంలో సోషలిస్టు చైతన్యం దిగజారడం, సంస్కరణవాద సిద్ధాంతాల ప్రభావం, పరిశ్రమల్లో అధికారుల పెత్తందారీతనం వంటి అనేక కారణాలు సోషలిజం నిర్మాణంలో కార్మిక వర్గ నాయకత్వ పాత్రను బలహీన పరిచాయి. పెరుగుతున్న ప్రజల అవసరాలు, ఆకాంక్షలను రాజ్యం గ్రహించలేక పోయింది. ఫలితంగా అనేక సరుకుల కొరత ఏర్ప డింది. సామ్రాజ్య వాద పాత్ర కూడా తక్కువగా అంచనా వేయబడింది. పెట్టుబడిదారీ సిద్ధాంత వ్యాప్తిని అరికట్టలేదు. ప్రజల్లో పెరుగుతున్న అసంతప్తిని ప్రతీఘాత శక్తులు ఆసరా చేసుకుని సోషలిస్టు వ్యవస్థను నాశనం చేసి, పెట్టుబడిదారీ వ్యవస్థను పునరుద్ధరించాయి. సోషలిస్టు వ్యవస్థను నాశనం చేస్తున్న కొద్దీ కార్మికవర్గ స్థితిగతులు దిగజారాయి. సోషలిస్టు వ్యవస్థలో పొందుతున్న ప్రయోజనాలు తొలగించబడ్డాయి. కార్మికుల స్థితిగతులు నేల చూపులు చూడడం, ఉద్యోగ భద్రత కోల్పోవడం, నిరుద్యోగం పైకి ఎగబాకడం, జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారడంతో రష్యన్ ప్రజలు తామేం కోల్పోయామో తెలుసుకోవడం మొదలుపెట్టారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో, కార్మిక వర్గంలో...దోపిడీకి లూటీకి వ్యతిరేకత పెరుగుతోంది. ఈనాడు నయా ఉదారవాద విధానాలు రోసిపోయాయి. పెట్టుబడిదారీ వ్యవస్థే సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఈనాటి దోపిడీ వ్యవస్థకి ప్రత్యామ్నాయాన్ని ప్రజలు వెతుక్కుంటున్నారు. భారతదేశంలో మనం 75 సంవత్సరాల స్వతంత్ర సంబరాలు జరుపుకోబోతున్నాం. మరోవైపు నయా ఉదారవాద ఎజెండాని ఎంతమంది ప్రజలు వ్యతిరేకిస్తున్నా అమలు చేయాలనే మొండి వైఖరితో మోడీ ప్రభుత్వం వుంది. సన్నకారు రైతుల వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేసే 3 బిల్లులను వ్యతిరేకిస్తూ రైతులు ఏడాది కాలంగా పోరాడుతున్నారు. తమ ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తూ-సంఘం నిర్మించుకునే హక్కు, సంఘటితంగా జీతభత్యాలు, పనిని గురించి బేరసారాలు చేసుకునే హక్కు, సామూహిక కార్యక్రమాలు చేపట్టే హక్కు - లేకుండా చేసి, తమను దాదాపు బానిసలుగా చేసే లేబర్ కోడ్‌లను కార్మికులు వ్యతిరేకిస్తున్నారు. ఈ విధానాలన్నీ జాతి సంపదను ఆశ్రిత కార్పొరేట్లు, లూటీలు, దోపిడీలు చేసుకోడానికి అనువైన విధానాలే. అయితే, ఈ విధానాలను అమలు చేస్తున్నది ఒక్క బిజెపి ప్రభుత్వమే కాదు.

# 'జై భీమ్' నేపథ్యం-జై పోరాటం, జై న్యాయం



న్యాయం కోసం మహిళలు చేసే పోరాటమే తనను ఉత్తేజపర్చిందంటారు జస్టిస్ చంద్రు. ఎమర్జన్సీలో డివైఎఫ్ఐ కార్యకర్తగా పని చేస్తున్న కాలంలో నాగమణి అనే మహిళ అందుకు ప్రేరణ అయింది. దేశంలో ప్రజాస్వామ్య వాతావరణం లేని హక్కుల అణచివేత కాలం అది. అయితే ఆ దశలో నాగమణి తనకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రం దేశం దృష్టికి తేగలిగింది. ఎమర్జన్సీ అత్యాచారాలపై నియమించిన కమిటీ ముందుకు ఆమె కేసు వెళ్లింది. తమిళనాడులో ఒక రిటైర్డు న్యాయమూర్తి అధ్యక్షతన ప్రత్యేకంగా విచారణ కమిషన్ ఏర్పాటైంది. అక్షరం ముక్క రాని నాగమణి అంత ప్రభావం చూపగలిగినప్పుడు తానెందుకు న్యాయం కోసం పోరాటం చేయొద్దని ఆలోచించిన చంద్రు ఆ మార్గం పట్టారు.మన మెగా సూపర్ పవర్ స్టార్లకు ఏమాత్రం తీసిపోని తమళ హీరో దక్షిణాది ప్రముఖ కథానాయకుడు సూర్య, భార్య జ్యోతిక అందించిన 'జై భీమ్' చిత్రం ఇప్పుడు ఓటిటి లో ఒక విభిన్న సంచలనం. జ్ఞానవేల్ దర్శకత్వంలో నిజమైన హీరోయిజం అంటే ఏమిటో, సమాజంలో అన్యాయాలపై పోరాటం అంటే ఏమిటో కొత్త నిర్వచనం ఇస్తున్నది. చిత్రం కథ, నటీనటుల ప్రతిభ, సంభాషణలు సాంకేతిక నైపుణ్యాలతో పాటు ఈ మొత్తానికి ప్రేరణగా నిలిచిన సామాజిక సంఘర్షణ న్యాయ పోరాట చరిత్ర నీరాజనాలు అందుకుంటున్నాయి.

**వాస్తవ గాథ, సాహసిక చిత్రణ**

బ్రిటిష్ వారి హయాంలోనే అనేక ఆదివాసి వెనకబడిన జాతులపై నిష్కారణంగా నేరస్త ముద్ర వేశారు. స్వాతంత్ర్యానంతరం పాలకులూ వాటిని సరిదిద్దలేదు. ఆ విధంగా అణగారిన జాతులు, ఆదివాసులపై అనాగరిక నేరస్త ముద్ర వేసి అయినదానికి కానిదానికి బలితీసే అన్యాయ వ్యవస్థ అమానుషత్వంపై, సిపిఎం నాయకుడు గోవిందన్ తదితరుల సాయంతో సాహసికుడైన న్యాయవాది చేసిన పోరాటం, అంతిమంగా సత్యాన్ని నిరూపించడం ఈ కథ. తమిళనాడు లోని కడలూరు జిల్లా వృద్ధాచల్ పట్టణం పరిసరాల్లో జీవించే ఒక ఆదివాసి తెగ అందై కురుంబర్. ఎన్నో కలలతో జీవితానికో గూడు నిర్మించాలనుకుంటున్న యువ జంట రాజకన్ను, సెంగాని (తెలుగులో రాజయ్య, చిన్నతల్లి) బుట్టలల్లుతూ పొలాల్లో పని చేస్తూ జీవితం సాగిస్తుంటారు. కలుగుల్లో ఎలుకలు, పందికొక్కులు పట్టుకుంటూ వుంటారు. 1993లో రాజకన్ను ఊళ్లో పని లేకపోవడంతో ఏదైనా చేసుకోవాలని పక్క ఊరికెళతాడు. ఆ సమయంలోనే స్వంత ఊరి పెత్తందారు ఇంట్లో బంగారం పోతుంది. రాజకన్నుపై సందేహం వ్యక్తం చేస్తాడు యజమాని. గర్భవతిగా ఉన్న సెంగానిని పోలీసులు హింసిస్తారు. ఆ అమాయకుణ్ని ఘోర చిత్ర హింసలపాలు చేసి ప్రాణాలు తీస్తారు. శవాన్ని కాల్వలో పడేస్తారు. స్టేషన్ నుంచి పారిపోయాడని కథ అల్లుతారు. అక్కడి నుంచి భర్త కోసం సెంగాని అన్వేషణ మొదలవుతుంది. ఈ క్రమంలో సిపిఎం కార్యకర్తలను ఆశ్రయిస్తుంది. అధికారులతో ఎంతగా మాట్లాడినా నిజం చెప్పరు. అప్పుడే న్యాయవాది చంద్రు దగ్గరకు వెళతారు. తను కూడా ఉద్యమాలలో పని చేస్తూ సమాజం కోసం పోరాట్టానికే న్యాయ విద్య అభ్యసించిన వ్యక్తి. అధినేతలు పోలీసుల ఒత్తిళ్లు, వేధింపులు... అన్నిటినీ ఎదుర్కొని 1996 నాటికి తాత్కాలిక ఉత్తర్వులు, సెంగానికి పరిహారం వస్తాయి. సిబిసిఐడి విచారణ తర్వాత మరో పదేళ్లకు అంటే 2006లో పూర్తి తీర్పు వెలువడి పోలీసులకు 14 ఏళ్ల శిక్షలు పడతాయి. పోలీసు హింసలు, అమాయకులను ఇరికించడం, వివక్షలు వంటివి చూపించిన సినిమాలు గతంలోనూ వచ్చాయి గాని 'జై భీమ్' ఎలాంటి నాటకీయత లేకుండా సినిమా హైప్‌లు లేకుండా ఇతివృత్తం పైనే కేంద్రీకరించి నడవడం ప్రత్యేకత. సూర్య ఆ పాత్రలో ఎంతో నిగ్రహంతో నటించగా, సెంగానిగా లిజోమల్ జోస్ కష్టమైన ఆ పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేశారు. మణికంఠన్ రాజకన్నుగా బాగా నటించారు. ప్రకాశ్‌రాజ్, రావు రమేష్ వంటి వారు కూడా చిత్రాన్ని రక్తి కట్టించారు.

**అసలైన ప్రేరణ జస్టిస్ చంద్రు**

అప్పట్లో లాయర్‌గా పోరాటం చేసిన కె.చంద్రు తర్వాత హైకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 2006లో మదురై బెంచికి తాత్కాలిక న్యాయమూర్తిగా పనిచేసిన చంద్రు...2009 నుంచి 2013 వరకూ మద్రాను హైకోర్టులో వని చేసి రిటైరయ్యారు. తన పదవీ కాలంలో ఆయన అనేక ప్రత్యేకతలు సృష్టించారు. 'మిలార్డ్' అన్న పదాన్ని వినియోగించకుండా ఉత్తర్వులు చేశారు. మొత్తం 96,000 కేసులు పరిష్కరించి రికార్డు సృష్టించారు. ఆయన ఇచ్చిన అనేక తీర్పులు సంచలనం సృష్టించాయి. స్త్రీలు అర్చకులుగా వుండవచ్చునన్న తీర్పు వాటిలో కీలకమైంది. మతాల అంతరాలతో బతికింది గాక మరణానంతరం శ్మశానాలు కూడా కులాలు, మతాల వారీగా వుండనవసరం లేదని ఆయన ఒక తీర్పులో చెప్పారు. తన పదవీ కాలంలో పరిష్కరించిన కీలకమైన 20 కేసుల వివరాలతో "లిజన్ టు మై కేసెస్" (నా కేసులు వినండి) అన్న పుస్తకం రచించారు. ఇంగ్లీషులో దాన్ని లెఫ్ట్‌వర్డ్ ప్రచురించింది. ఇదే తమిళంలో 'అంబేద్కర్ ఒలియల్ ఎనదు తీర్పుగళ్' (అంబేద్కర్ వెలుగులో నా తీర్పులు) పేరుతో వచ్చింది.

న్యాయం కోసం మహిళలు చేసే పోరాటమే తనను ఉత్తేజపర్చిందంటారు జస్టిస్ చంద్రు. ఎమర్జన్సీలో డివైఎఫ్ఐ కార్యకర్తగా పని చేస్తున్న కాలంలో నాగమణి అనే మహిళ అందుకు ప్రేరణ అయింది. దేశంలో ప్రజాస్వామ్య వాతావరణం లేని హక్కుల అణచివేత కాలం అది. అయితే ఆ దశలో నాగమణి తనకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రం దేశం దృష్టికి తేగలిగింది. ఎమర్జన్సీ అత్యాచారాలపై నియమించిన కమిటీ ముందుకు ఆమె కేసు వెళ్లింది. తమిళనాడులో ఒక రిటైర్డు న్యాయమూర్తి అధ్యక్షతన ప్రత్యేకంగా విచారణ కమిషన్ ఏర్పాటైంది. అక్షరం ముక్క రాని నాగమణి అంత ప్రభావం చూపగలిగినప్పుడు తానెందుకు న్యాయం కోసం పోరాటం చేయొద్దని ఆలోచించిన చంద్రు ఆ మార్గం పట్టారు. మన దేశంలో మహిళలు కోర్టులకు వెళ్లి పోరాటం మరింత కష్టమనేది ఆయన అభిప్రాయం. అనుభవం. ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేకంగా కృషి చేశారు. వారికి న్యాయం జరిగేలా చేయడానికి కావలసిన భాష కూడా ఇంతవరకూ ఏర్పడలేదంటారు. పాండ్యన్ అనే ట్రాన్స్‌జెండర్ పై సోదరి కేసు వేసింది. ఈ కేసులో తీర్పు రాయడానికి పాండ్యన్‌ను ఏమనాలి? అనివార్యంగా అయిష్టంగా 'అతను' అని రాయాల్సి వచ్చినందుకు ఎంతో బాధ పడ్డానంటారు. మరో కేసులో ఒక మహిళను మతి స్థిమితం లేదని ఉద్యోగం నుంచి తొలగించారు. చంద్రు ఆ కేసు విషయంలో లోతుగా కృషి చేశారు. ఆమెకు న్యాయం చేయడం కోసం మానసిక వైద్య పరీక్ష చేసుకోమని కోరారు.అయితే ఆ మహిళ అందుకు ఇష్టపడలేదు. ఆయనే ఎలాగో నచ్చజెప్పి పరీక్షలు జరిపించారు. శారీరక అస్వస్తత ఎలాంటిదో మానసిక అస్వస్తత కూడా అలాంటిదేనని దానికి గాను వారిని పని నుంచి తొలగించడం వంటి శిక్షలు వేయడం అన్యాయమని చెప్పారు. ఈ కేసులో ఆమెకు అనుకూలంగా తీర్పు వచ్చింది గాని అప్పటికే ఆమె చనిపోవడం ఆయనకు ఎంతో బాధ కలిగించిన విషయం. శ్రమ జీవులు, ఆదివాసులు, దళితులు, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా మన చట్టాలు, వ్యవస్థ ఎలా పని చేస్తాయో ఆయన ప్రత్యక్షంగా చూశారు. అన్యాయం జరిగినా అందుకు సంబంధించిన వాస్తవ నిబంధనలు ఏమిటో, ఎలా ఉల్లంఘించబడ్డాయో, ఎలా చెబితే కోర్టు ముందు నిలుస్తుందో వారికి తెలియదు. ఆ హడావుడిలో, బాధలో క్రాస్ ఎగ్జామినేషన్ ఒత్తిడిలో, లాయర్ల అనవసర సలహాలతో తమకు నష్టం కలిగించేలా కూడా మాట్లాడవచ్చు. అందుకే 'జై భీమ్'లో సెంగాని తన దగ్గరకు వచ్చినప్పుడు చంద్రు జరిగింది జరిగినట్టు చెప్పమని అడుగుతాడు. దాన్ని తమిళంలోనే రాసుకుని ఆమెను మళ్లీ అడిగి నిర్ధారించుకుంటాడు. తర్వాతనే ఇంగ్లీషులో రాసుకోవడం. వున్నది వున్నట్టు అనేది ఇక్కడ సూత్రం. న్యాయం తప్పక జరుగుతుందని చెప్పడం నిజమే గాని దాన్ని సాధించేందుకు పోరాటం చాలా నేర్పుతో ఓర్పుతో నైపుణ్యంతో చేయాలంటారు. చట్టం వ్యవస్థపై ఆధారపడి వుంది గాని వ్యవస్థ చట్టంపై ఆధారపడి లేదన్నది కారల్ మార్క్స్ ప్రసిద్ధ వాక్యం. ప్రజా పోరాట కార్యకర్తగా హక్కుల న్యాయవాదిగా ఉన్నత న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రు జీవితం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుంది. ఆ రోజుల్లో ఆయన నిరుపేదల దగ్గర రూపాయి కూడా ఫీజు తీసుకోకుండా వాదించేవారట. న్యాయమూర్తిగా తన పదవీ కాలం చివరి రోజున మీడియాను పిలిచి మాట్లాడారు. తాను సుప్రీం కోర్టులో ప్రాక్టీసు చేయబోననీ, ఏ ట్రైబ్యునల్ లోనూ పదవి తీసుకోబోననీ ప్రకటించారు. భారత ప్రధాన న్యాయమూర్తులే రాజ్యసభలకూ ఇతర పదవులకు ఎగబడే కాలంలో ఇది అరుదైన ఆదర్శం! 'జై భీమ్' విడుదలైన తర్వాత మీడియా సంస్థలలో జస్టిస్ చంద్రు ఇంటర్వ్యూలు విస్తారంగా వస్తున్నాయి. సోషల్ మీడియా ఆయనను ఒక హీరోగా అభినందిస్తున్నది. భారత రత్న ఇవ్వాలని కూడా అనేకమంది అంటున్నారు. అన్నట్టు జస్టిస్ చంద్రు విజయవాడ, హైదరాబాద్‌లతో సహా తెలుగు నగరాల్లోనూ పర్యటించారు. ఐలూ సభలకు విచ్చేశారు. చాలా నిరాడంబరుడు. ఈ వ్యాసకర్త ఆయన ప్రసంగాలను అనువదించారు కూడా.

**తెరపై సామాజిక న్యాయ పవనాలు**

తమిళనాడులో కమ్యూనిస్టు ఉద్యమం మొదటి నుంచి గ్రామాలలో కుల వివక్షపైన పెత్తందార్ల దౌర్జన్యాలపైన పోరాడుతోంది. ఇటీవలనే తెలుగులో వచ్చిన నారప్ప చిత్రం (తమిళంలో అసురన్) అయిదున్నర దశాబ్దాల కింద కీలవెన్మణిలో దళితులను సజీవ దహనం చేసిన సంఘటనకు చిత్రరూపమే. అది కూడా సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలను అణచివేసేందుకే జరిగింది. ద్రవిడ భావజాలం, బ్రాహ్మణేతర ఉద్యమం తర్వాత కాలంలో వెనకబడిన కులాల పోరాటం వంటివి దీన్ని మరింత పదునెక్కించాయి. తెలుగు రాష్ట్రాలలో కెవిపిఎస్ లాగే తమిళనాడులో అస్పృశ్యతా నిరోధక సంఘం పనిచేస్తున్నది. ఇప్పటికీ రాష్ట్రంలో ఏదో మూల వివక్షపై పోరాటం కథలు వింటూనే వుంటాం. ఏవో కొద్ది మినహాయింపులు తప్ప మామూలుగా మన సినిమాలలో పేద ధనిక తేడాలు చూపినంతగా కుల వివక్షనూ కింది కులాల పేర్లనూ వినం. దక్షిణ భారత చిత్ర పరిశ్రమకు కూడా మూల పీఠమైన మద్రాసులో రజనీకాంత్ లాంటి మాస్ హీరో కూడా పా రంజిత్ నిర్దేశకత్వంలో 'కబాలి, కాలా' వంటి చిత్రాలలో ఉపేక్షిత వర్గాల (సబ్ ఆల్టన్) కథలను తీసుకోవలసిన పరిస్థితి రావడం గమనించదగింది. మాస్ మసాలాకు ఫార్ములా కథలకు పేరు మోసిన తెలుగులోనూ 'రంగస్థలం'తో మొదలుపెట్టి ఈ తరహా కథలు నెమ్మదిగా పెరుగుతున్నాయి. తీరులో తేడాలున్నా ఈమధ్య కాలంలో 'కలర్ ఫోటో, ఊపిరి, లవ్‌స్టోరీ' వంటి చిన్న పెద్ద చిత్రాలు కుల సమస్యను తీసుకోవడం యాదృచ్ఛికం కాదు. పాతికేళ్ల కిందటే ఆదివాసులపై పోలీసు దౌర్జన్యం, మిస్సింగ్ కేసును తీసి జాతీయ అవార్డు సాధించిన సి. ఉమా మహేశ్వరరావు, ఈమధ్య 'ఇట్లు అమ్మ' చిత్రంలో ఇలాంటి అంశాన్ని మరో కోణంలో చూపించడం గమనించదగ్గది. మీడియాలో సోషల్ మీడియా లాగా సినిమాలకు ఓటిటి (ఓవర్ ది టాప్) సమాంతర ప్రయత్నాలకు దోహదం చేస్తున్నది. 'జై భీమ్' ఈ కోవలో మైలురాయి వంటి ప్రయత్నం. మహిళల సమస్య పైనే వచ్చిన 'పింక్'ను తెలుగులో 'వకీల్ సాబ్'గా తీసిన తీరుకూ, 'జై భీమ్' కూ తేడాను విమర్శకులు చెప్పుకోవడమే గాక ప్రేక్షకులూ గమనించారు. అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటి చారిత్రక పాత్రలకు కూడా లేని పోని కల్పనలు జోడించి భారీ వాణిజ్య చిత్రాలుగా తీసే కాలంలో అతి సామాన్యులతో కలసి అభ్యుదయ శక్తులు సాధించిన విజయం 'జై భీమ్' అంటూ ముందుకు రావడం ఎంత గొప్ప విషయం!



## ఇంకా చాలదా... ?

చమురు పోటుకు చెప్పు దెబ్బతో
ధరల దెయ్యం కదిలిందా ?
అధికార మదం కళ్ళిప్పిందా?

చూస్తూ ఉన్నారు కదాని
మేపుతూ పోతూ ఉంటే
ఓటు ఘాటు చూపకుంటారా?
పోరు బాట వదిలి పెడతారా?

కార్పొరేట్ల దువ్వుడు పెరిగి
జనంపై భారాల బండలేస్తే
అటు పోరాటాలతో
ఇటు ఓటు వేటుతో
ప్రభు వర్గాలకు దిమ్మ తిరిగిందేమో
జి 20 లోనే కార్పొరేటు పన్నన్నారు

ఇది జనం కళ్ళకు మాస్కేనని
జనాగ్రహానికి జడిసిన పూతేనని
ఇంకా ఇంకా గుర్తించకుండా
ముసుగు పాలన చేస్తూ ఉంటే
నిద్ర లేచిన కష్టజీవి కన్నెర్రని
చూడకుండా చేసే చేష్ట
ఎల్ల కాలం చెల్లుతుందా ???
గాయపడిన సన్న జనం
పిడికిలెత్తకుంటుందా ???

..క

# ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరు సహకరించాలి

మధిర నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్లను ఏర్పాటు చేసిన కూడా అనేక ప్రమాదాలు చోటు చేసుకొని అవయవాలు కోల్పోయిన వారు ఎందరో ఉన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఎన్నో మధిర మున్సిపాలిటీలు ఉన్నాయి. దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదు, ప్రమాద హెచ్చరిక బోర్డులు గాని, స్పీడ్ లిమిట్ గాని, రోడ్ టర్నింగ్ సూచించే సూచికలు గాని ఎక్కడ కూడా ఏర్పాటు చేయలేదు. దీనివల్ల వాహనదారులు కూడా వాళ్లకి ఇష్టమెుచ్చినట్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా రైల్వే ఫ్లైఓవర్ రెండు అంచుల లో గల కాంగ్రెస్ ఆఫీస్ , వైఎస్సార్ సెంటర్లో వాహనదారులు గజిబిజి గందరగోళం లో పడుతున్నారు. ఇంకా ముఖ్యంగా ప్రమాద అంచుల్లో ప్రయాణమైనా ఆత్కూరు రింగ్ రోడ్ నుండి వైఎస్సార్ శౌరస్త అక్కడ అనేక ప్రమాదాలు తో ప్రాణాలు కోల్పోయిన యువకులు చాలా మంది, తల్లి దండ్రుల ఆర్తనాదాలు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి ముందుగా రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంతలను మరమ్మతులు చేపట్టాలి దాని వల్ల ప్రమాదాలు నివారించే అవకాశాలు ఎక్కువ. ఈ ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల వారు చర్యలు తీసుకోవాలి. అలాగే రెడ్డి గార్డెన్ ప్రస్తుత కాలంలో ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశంగా మధిర ప్రజలు చెప్పుకుంటున్నారు..... ప్రమాద నియంత్రణలో తమ వంతు బాధ్యతగా




దాతలైన మేళం శ్రీనివాస్ యాదవ్, హెచ్.పీ గ్యాస్ యజమాని కళ్యాణి అందించిన ప్రమాద హెచ్చరిక డబ్బాలు కూడా ఆయా ప్రాంతాల్లో లేకపోవడం, హెచ్చరిక బోర్డు లేక రాత్రి వేళలో ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఈ ప్రమాదాల నియంత్రణలో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థలు స్పందించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి, అలానే రోడ్డుపై ఉండే లోతైన గుంటలకు కూడా మరమ్మతులు నిర్వాహణకు సహకరించి ప్రమాదాల నియంత్రణలో భాగస్వాములు అవ్వాలని మధిర మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.. వాహనదారులు పోలీసువారి హెచ్చరికలు పాటిస్తూ హెల్మెట్ ధరించడం, తాగివాహనం నడపకుండా ఉండడం, స్పీడ్ డ్రైవింగ్ చెయ్యకుండా ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా వారు వంతు బాధ్యత తో వారు వారితో పాటు వారి కుటుంబ సభ్యులను కూడా దృష్టిలో పెట్టుకొని వాహనాలను రోడ్డుపై నడపాలని కోరుకుంటూ..

## ఆర్ వి ఆర్ సిండికేట్ ఆధ్వర్యంలో మూడోరోజు అన్నదాన వితరణ




మధిర, నవంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ స్వామి అయ్యప్ప అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో ఆర్ వి ఆర్ య్ సిండికే కమిటీ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంకార్యక్రమానికి దాత శ్రీ బత్తినేని రోశయ్య వారు మరియు వారి కుటుంబానికి స్వామివారి ఆశీసులు ఉండాలని కోరుకుంటున్నాము. మండల దీక్ష లో భాగంగాలో ప్రతి ప్రతి రోజు అన్నదానం కార్యక్రమం జరుగుతుందని కమిటీ వారు తెలిపారుమండల దీక్ష కాలంలో జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి బియ్యం దాత శ్రీ ధూళిపాటి. వీరయ్య చౌదరి మరియు ఈ మండల దీక్ష కాలంలో జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి కందిపప్పు దాత శ్రీ తేళ్ళ. వాసుదేవరావు .ఈ మండల దీక్ష కాలంలో జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి మాలాధారులు అందరు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రలు కాగలరు మా.అడ్రస్లై కేర్ హాస్పిటల్ పక్కన కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఎదురుగా,మధిర నీయోజకవర్గ పరిధిలో ఉన్న అయ్యప్ప స్వామి తెలియజేయడం అయినది

## రోటరీ-ఆపి-రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం ఆదర్శనీయం ఎమ్మెల్యే డా.సంజయ్




జగిత్యాల, నవంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల ప్రాంతంలోని రోడ్డు ప్రమాదంలో ఇతరత్రా పాముకాటు, షుగర్, పోలియో గానీ కాలు కోల్పోయిన దివ్యంగులకు అవసరమైన జైపూర్ ఫుట్ ను ఉచితంగా అందించడానికి స్క్రీనింగ్ కార్యక్రమంను ఎఎపిఐ ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్, రోటరీ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వాహకులు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, సామాజిక కార్యక్రమాలకు తోడుగా రోటరీ-ఆపి-రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం ఆదర్శనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యంగుల సంక్షేమంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి డా.బి.నరేష్, డిఎస్పీ ప్రకాష్ , రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, రోటరీ, ఆపి సభ్యులు టివి సూర్యం, కాశీరావు, మోతె సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల బాలానంధం భౌతిక కాయానికి నిమ్మ నారాయణ విశ్రాంత జడ్జి నివాళులు



హైదరాబాద్ నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ సీనియర్ దళిత ఉద్యమ నాయకులు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఉద్యమ నాయకులు ఆవుల బాలానంధం శనివారం నాడు సాయంత్రం అనారోగ్యంతో హైదరాబాద్ లో పరమపదించారు. అంత్యక్రియలు అంబర్ పేట లోని స్మశాన వాటికలో ఆదివారం నాడు నిర్వహించారు. స్వర్గీయ ఆవుల బాలానంధం వయస్సు 79 సంవత్సరాలు. ఈ.సి.ఐ.ఎల్. ఉద్యోగి. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం నిర్మాణంలో రాష్ట్ర అధ్యక్షుడిగా, మాలల ఐక్య వేదిక వ్యవ స్థాపక జాతీయ అధ్యక్షుడు గా వివిధ హొదాల్లో దళిత హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేశారు. గండి పేటలో లక్షలాది మాలలతో మాలల అలై బలై నిర్వహించారు. అనేక మంది నాయకులను రచయితలను ప్రోత్సహించారు. ప్రతి కార్యకర్తను పేరు పేరున పలకరించి అందరి తలలో నాలుక అయినారు. మల్లెమాల పత్రికకు చీఫ్ ఎడిటర్ గా ఉండి అనేక సమస్యల ను వెలికి తీయడంద జరగింది. దళిత రత్న, భాగ్య రెడ్డి వర్మ మెమోరియల్ అవార్డులు అందుకున్నారు. ఆది హిందూ భవన్ పరిరక్షణ, ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ద్వారా ఇతోధికంగా సేవలు అందించారు. ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ ఆర్గనైజేషన్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా సామాజిక, రాజకీయ ఉద్యమ నిర్మాణం, విస్తరణ లో పాల్గొన్నారు. షెడ్యూల్స్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం తన అధ్యక్షతన 52 రోజుల నిరాహార దీక్ష లు చేసి డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ భవనం, గురుకులాలను సాధించడం జరగింది. అనేక మంది ఉద్యమ నాయకులను ప్రోత్స హించడం జరగింది. ఆయన మరణం యావత్ దళిత జాతికి తీరని లోటు. మాల సంక్షేమ సంఘం, మాల విద్యావంతుల వేదికల తరుపున వారికి నివాలులు అర్పించారు. విశ్రాంత జడ్జి నిమ్మ నారాయణ, పంచాయతీ రాజ్ విజిలెన్స్ మరియు నాణ్యత నియంత్రణ డిఇఇ మోతుకు భూమన్న, అంజయ్య తాల్క, డాక్టర్ నిమ్మ బాబురావు, డాక్టర్ జి.వి.రత్నాకర్ ఉత్తం శ్రీనివాస్, ఆస శ్రీరాములు,ముచ్చ పంకజ్ కుమార్, ఆర్క శ్రీకాంత్, నిమ్మ అంజన్ కుమార్, నిమ్మ చైతన్య, ఆస సాయి కృష్ణ, సల్ల నర్సింగ్ రావు, అంబటి క్రిష్ణ, నానం సురేష్, అస మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ తాళ్ళూరి హరీష్ బాబు జన్మదిన వేడుకలు



మధిర నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి : మధిర టీఆర్ఎస్ కార్యాలయం సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్ళూరి హరీష్ బాబు పుట్టినరోజు సందర్భంగా మధిర లోని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు నివాసంలో హరీష్ బాబు తో కేక్ కట్ చేపించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు కి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అక్కడ ఉన్న పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు , మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు రైతు బంధు మండల కన్వీనర్ చావా వేణు అరిగే శ్రీనివాసరావు బొగ్గుల భాస్కర్ రెడ్డి త్తవరపు ప్యారీ మొండెం వెంకయ్య మేడికొండ కిరణ్ జె.వి.రెడ్డి , గద్దల నాని గద్దల రాజా పర్సా శ్రీనివాసరావు ఆళ్ల నాగబాబు , వేల్పుల శివ అబ్దుల్ కూరేశ్ , కొంగర రవి.

## తిప్పన్నపేట మాల సంఘభవనం కు నిధులు కేటాయించాలని జడ్పీ చైర్ పర్సన్ కు వినతి



జగిత్యాల, నవంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల అర్బన్ మండలం లోని తిప్పన్నపేట మాల సంఘభవనానికి నిధులు కేటాయించి, భవన నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కోరుతూ తిప్పన్నపేట మాల సంఘనాయకులు జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయం లో జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నారని, కుల సంఘాలకు ప్రత్యేక నిధులు కెటయించడంతో పాటు వారి ఆర్థికంగా ఎదగడం కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడు కులసంఘాల అభివృద్ధి ని పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. మాల సంఘభవనం కు నిధులు కేటాయించేలా కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పన్నపేట పేట మాల సంఘం కార్యవర్గం, సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామానికి వైకుంఠ రథం చేతి కర్రలు పంపిణీ



యాదాద్రి నవంబర్ 7 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర క్రీస్తు శేషులు పైళ్ల బుచ్చి రెడ్డి గారి జ్ఞాపకార్థం అతని కుమారులు రమణారెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి లు గ్రామానికి సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో గ్రామానికి వైకుంఠ రథం మరియు వయోవృద్ధులకు 200 మందికి




చేతికర్రలు,పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి,ఎంపిటిసి బండారి ఎల్లయ్య,ఉప సర్పంచ్ పైళ్ల రవీందర్ రెడ్డి,దేవాలయ చైర్మన్ కోమటిరెడ్డి అనంత రెడ్డి,చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చింతల సురేందర్ రెడ్డి, ఎన్జీవో మండల కో ఆర్డినేటర్ పైళ్ల మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ కొలను మహేందర్ రెడ్డి,కళ్లెం సుదర్శన్ రెడ్డి,కోమటిరెడ్డి ఇంద్రా రెడ్డి,పైళ్ల గణపతి రెడ్డి,గ్రామ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటాను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మర్రి నిరంజన్ రెడ్డి




ఇబ్రహీంపట్నం అక్టోబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం బండలేమూర్ గ్రామం ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సరఫరా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు, సర్పంచ్, ఎంపిటిసి కోరిక మేరకు అడిగిన వెంటనే తన సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలలో బోరు వేయించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మర్రి నిరంజన్ రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు, గ్రామస్తులు మరియు ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయ బృందం మర్రి నిరంజన్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగ శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి ,మండల ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షుడు ఎడ్మా నరేందర్ రెడ్డి,మండల కో ఆప్షన్ నెంబర్ వాజిద్ బాయ్,%జ్ఞుఋఎం% డైరెక్టర్ హన్మంతు రెడ్డి, గ్రామ పెద్దలు ,వార్డు మెంబర్లు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎల్.రమణ: మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి




జగిత్యాల, నవంబర్ 07 ( ప్రజాపాలన ప్రతినిధి): వేములవాడ పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహొత్సవం లో రాష్ట్ర అద్వకేట్ జనరల్ శివనంద ప్రసాద్, తెరాస నాయకులు మాజీ మంత్రి ఎల్.రమణ, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి ప్రవీణ్ కలిసి పాల్గొన్నారు. వారి వెంట రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు మరియు వేములవాడ పట్టణ కార్యవర్గం సభ్యులు ఉన్నారు.

## అట్టహాసంగా జిల్లెలగూడ లో యాదవ సంఘం సదర్ మేళా




బాలాపూర్:నవంబర్ 7, ప్రజాపాలన (ప్రతినిధి) : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ లో శుక్రవారం యాదవుల సంఘం ఆధ్వర్యంలో సదర్ మేళాను అట్టహాసంగా నీర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మీర్పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి తో పాటు స్థానిక కార్పొరేటర్లు పాల్గొని, అలాయి... బలాయి తో పాటు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా యాదవ్ సంఘం హరు దున్నపోతుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్ధల చిన్న బీరప్ప, పద్మా నరసింహ్మా యాదవ్, మేళ నిర్వాహకులు రమేష్ యాదవ్, కాశీరాం యాదవ్, నరేష్ యాదవ్, ముకేష్ యాదవ్, జగన్, రమేష్, శంకరయ్య యాదవ్, టిఆర్ఎస్ కర్రే వెంకటేష్, కుర్మా పుష్పాల రామకృష్ణ, లక్ష్మణ్ యాదవ్, సుధాకర్ యాదవ్, సుదీప్ యాదవ్ బిజెపి నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ మహాసభల్లో లాయర్ రామరాజు కు సన్మానం




మధిర,నవంబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర యాదవ న్యాయవాదుల లీగల్ సెల్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మధిర న్యాయవాది, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు, నాగవరప్పాడు మాజీ సర్పంచ్. ఈ సమావేశంలో మంత్రివర్యులు శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ , మాజీమంత్రి సి. కృష్ణా యాదవ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ , షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ , నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ , హైకోర్టు జీ పి మరియు తెలంగాణ రాష్ట్ర యాదవ న్యాయవాదుల లీగల్ సెల్ అధ్యక్షుడు శ్రీ చెలకాని వెంకట్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో న్యాయవాది రామరాజు చావలి ని వారు ఘనంగా సన్మానించారు.

# కంచర్ల నరసింహారావు సేవలు మరువలేనివి

బోనకల్ ,అక్టోబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ మండల నాయకుడు కంచర్ల నరసింహారావు వర్ధంతి సందర్భంగా స్మారక స్థూపం దగ్గర నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎం గిరి మాట్లాడుతూ నరసింహారావు అనేక యువజన ప్రజా ఉద్యమాల్లో తన వంతు పాత్ర పోషించాడని ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు . నరసింహారావు చిన్నవయసులోనే చనిపోవడం అత్యంత బాధాకరమైన విషయమని అన్నారు. దోపిడి అసమానతలు ఉన్నంతవరకు అమరవీరులు సజీవంగా ఉంటారని వారిని ఎన్నటికీ ప్రజలు మరిచిపో రని ఆయన తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తు న్నారని ఆయన విమర్శించారు. ఆరుగాలం కష్టించి పండించిన అటువంటి వరి ధాన్యాన్ని కూడా కొనే పరిస్థితి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని




ఆయన విమర్శించారు. కోట్లాది రూపాయలు పెట్టి ఎన్నికల్లో ఓట్లు కొనడానికి డబ్బులు ఉన్నాయని కానీ రైతాంగం పండించిన పంటల కొనుగోలు చేయడానికి డబ్బులు లేకపోవడం శోచనీయమని కెసిఆర్ ప్రభుత్వం దగ్గర ఒక సమగ్రమైన వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్ని వర్గాల ప్రజల సమస్యల్ని ప్రశ్నిస్తే అనేక రకాలుగా ఉద్యమకారుల్ని వేధిస్తూ అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధించారని, ముఖ్యంగా అడవి ప్రాంతాల్లో వేలాది మంది సైన్యాన్ని దించి విప్లవ ఉద్యమాన్ని నిర్మూలించే కుట్ర చర్యలకు పాల్పడుతోందని దానికి బదులు కోట్లాది రూపాయలను ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తే మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు వులును రాజా, నాగయ్య ,నాగేశ్వరావు, గోపమ్మ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు కు తప్పిన ప్రమాదం



మధిర నవంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి):మధిర ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. నందిగామ - విజయవాడ హై వే పై నందిగామ సమీపం లో కారును సిమెంట్ మిక్సర్ కంటైనర్ లారీ వెనుక నుండి వేగంగా వచ్చి ఢీకొట్టింది కారు వెనక టైర్ పగిలి లారీ బంపర్ లో ఇరుక్కొని చాలా భీతవహంగా కన్పించింది. ప్రమాదం నుండి ఏటువంటి గాయాలు లేకుండా కుటుంబ సభ్యులు బయట పడటంతో ఊపిరి పీల్చుకున్నారు.




## మంచినీళ్ల లీకేజ్ పై స్పందించిన టీఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) :చిల్కానగర్ డివిజన్లో చిల్కానగర్ కృష్ణవేణి స్కూల్ వెనక మంచినీళ్లు లీకేజ్ అవి వృధాగా పోతున్న మంచినీళ్ళను పరిశీలించిన టీఆర్ఎస్ నాయకులు లీకేజీని వెంటనే రిపేర్ చేయాలని జలమండలి అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావ్ను, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్, పిట్టల నరేష్ ముదిరాజ్, గుడి మధుసూదన్ రెడ్డి ,చేర్యాల శ్రీనివాస్ ,ముక్కాల రామకృష్ణ ,కొంపల్లి రాజ్ కుమార్ ,పరమేష్ వేముల, మరియు బస్తి మహిళలు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండలంలో మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన జిల్లా పరిషత్ చైర్మన్



ఎర్రుపాలెం నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలో మరణించిన కుటుంబాలను పరామర్శించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెం, భీమవరం, రెమిడీచర్ల గ్రామాలలో పర్యటించారు. మొదటిగా చొప్పకట్లపాలెం గ్రామంలోని బొగ్గుల చిన్నపరెడ్డి ఇటీవల మరణించడం తొ వారి కుటుంబాన్ని పరామర్శించినారు. ఆనంతరం భీమవరం గ్రామం లో అనుమోలు అశోక్ రావు కుటుంబాన్ని, సూరం శెట్టి కృష్ణారావు కుటుంబాన్ని,దివ్వెల వసంతరావు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం రెమిడిచర్ల గ్రామం లో కొండేపాటి నాగేశ్వరావు మరణించడంతో వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శీలం కవిత, మండల టిఆర్ఎస్ నాయకులు పమ్మి సాంబశివరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మొగిలి అప్పారావు, పురుషోత్తం రాజు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పైళ్ల



యాదాద్రి నవంబర్ 7 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి రైతులు వరి ధాన్యం అమ్మకంలో మధ్యదళారీలను ఆశ్రయించి నష్టపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి రైతులకు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో మండలంలోని ఎదుల్లగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని నాణ్యతతో శుద్ధిచేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని, మధ్యదళారీలకు అమ్మి నష్టపోవద్దని ఆయన అన్నారు.అనంతరం మండల కేంద్రంలో ఓ ప్రయివేటు ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్,జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి,స్థానిక సర్పంచ్ బొల్లా లలితా శ్రీనివాస్,ఎంపిటిసి లు పలుసం రమేష్,కుండారపు యశోదా,పల్లెర్ల భాగ్యమ్మ,పైళ్ల రాజవర్ధన్ రెడ్డి,కునపురి కవిత, సురకంటి వెంకట్ రెడ్డి,ముద్దసాని కిరణ్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి,తుమ్మల వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యాల్లాంటి గ్రామీణ క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యం: మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ బ్యూరో 07 నవంబర్ ప్రజాపాలన : గ్రామీణ ప్రాంతంలో మెరికల్లాంటి క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యంగా కృషి చేయాలని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ హితవు పలికారు. ఆదివారం ధారూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. జ్యోతిప్రజ్వలన, క్రీడల పతాకావిష్కరణ అనంతరం వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం వృద్ధి చెందునని పేర్కొన్నారు. ఐకమత్యం నాయకత్వ లక్షణం సమయస్ఫూర్తి నిర్ణయాలు సమిష్టి విజయానికి సూచికగా నిలబడుతుందని వివరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో క్రీడలను అధోగతి పాలు చేశారని విమర్శించారు. అభివృద్ధితో పాటు క్రీడలకు కూడా పెద్దపీట వేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. క్రీడాకారులకు శిక్షకులకు మౌలిక వసతులు కల్పించి నైపుణ్య శిక్షణ ఇప్పించి మెరుగులు దిద్దారని పేర్కొన్నారు. ధారూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల రఘువీరారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మెరికల్లాంటి క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. వారిని గుర్తించి నైపుణ్య శిక్షణ ఇస్తే జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనడానికి 60 జట్లు వివిధ ప్రాంతాల నుండి వచ్చాయని వివరించారు. క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణమని ఎవరు కూడా అత్యుత్సాహం ప్రదర్శించరాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ధరూర్ మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బనిగండ్లపాడు నుండి మైలవరం వెళ్లే రోడ్డు కు ఇన్ని రోజులకు మోక్షం



ఎర్రుపాలెం నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో ఇటీవల బనిగండ్లపాడు నుండి మైలవరం వెళ్ళు సి సి రోడ్డు ను వేయడం జరిగింది. అయితే గ్రామం వరకే సిసి రోడ్డు పరిమితం అయింది, కాగా గ్రామం చివరి నుండి ప్యాచ్ పనుల కారణంగా నిలిపివేశారు. అయితే ఇన్ని నెలల తర్వాత ఆ రోడ్డు కి ఈరోజు కి మోక్షం కలిగింది.

## మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్న బీజేపీ అధికార ప్రతినిధి సింగారం కార్తీక్



మేడిపల్లి, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్న మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి సింగారం కార్తీక్. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు గోరిగే కృష్ణ, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, ఏసూరి యాదగిరి, కొల్లు బాల్ రాజ్, అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, ఈగ లక్ష్మీనారాయణ,గొరిగె వెంకటేష్, వర్కాల రాజేందర్ గౌడ్, దువ్వల రమేష్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, నామ శ్రావణ్, ఆకుల ఋషికేష్,గుండె పునేందర్, సింగారం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్యా.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## బత్తిని చారిటబుల్ ట్రస్ట్ మెగా వైద్య శిబిరం విజయవంతం

### వైద్య సేవలు అందించిన పలువురు వైద్యులు



బోనకల్, నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని మేఘ శ్రీ హాస్పిటల్ నందు బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం బీపీ, షుగర్, కంటి, దంత ప్రత్యేక వైద్య శిబిరం ఆదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా ప్రముఖ గుండె నిపుణులు డా. రాజ్ కుమార్ మాట్లాడుతూరక్తపోటు అధికంగా ఉన్నవారు బరువు పెరుగుదలను నియంత్రించుకుంటూ, క్రొవ్వు పదార్థాలు, వేపుళ్ళు, కేకులు, జంక్ ఫుడ్స్ కి చాలా వరకు దూరంగా ఉండాలన్నారు. మాంసాహారం నుండి లభించే క్రొవ్వులను, డాల్డా, వెన్న, హైడ్రోజినేటెడ్ నూనెలను చాలా వరకు తగ్గించుకోవాలని కోరారు.ఉప్పులో సోడియం అధికంగా ఉంటుందని, ఉప్పు అధికంగా తింటే శరీర ద్రవాల అసమతుల్యత పెరిగి రక్తపోటుని అధికం చేస్తాయని పేర్కొన్నారు. అందువల్ల ఉప్పు వాడకాన్ని తగ్గించాలని, బీ.పి ఉన్నవారు రోజుకి 2-3 గ్రా ఉప్పు కంటే ఎక్కువ తీసుకోకూడదని, బీ.పి మరీ ఎక్కువగా ఉంటే రోజుకి 1 గ్రా ఉప్పును మాత్రమే వాడుకోవాలని సూచించారు. దంత వైద్య నిపుణులు ఎస్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ధూమపానం, గుట్కా, పొగాకు తదితర అలవాట్లు దంతాలను తొందరగా దెబ్బతిస్తాయనన్నారు. షుగర్ పేషెంట్లు తప్పనిసరిగా దంత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దంతాలు, చిగుళ్ల పై షుగర్ పేషెంట్లకు అవగాహన కల్పించారు. అనంతరం బత్తినేని ట్రస్టు సభ్యులు తూము రోషన్ కుమార్, ఆర్ఎంపి డబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, పిల్లలమర్రి అప్పారావు పేషెంట్లకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాద్, సీపీఎం నాయకులు షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో వికారాబాద్ విజేతలు

### బాలికల కరాటే ప్రత్యేక శిక్షకురాలు స్వాతి



వికారాబాద్ బ్యూరో 07 నవంబర్ ప్రజాపాలన : రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు హైదరాబాద్ లోని టోలిచౌకీ లో నిర్వహింపబడ్డాయని బాలికల కరాటే ప్రత్యేక శిక్షకురాలు స్వాతి అన్నారు. వికారాబాద్ బాలబాలికలు ప్రథమ శ్రేణిలో ఉన్నారని పేర్కొన్నారు. బాలబాలికలకు కరాటే అత్యంతావశ్యకమని వివరించారు. మొత్తం 10 మంది కరాటే పోటీలలో పాల్గొనగా 9 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఒక్కరు ద్వితీయ శ్రేణిలో నిలిచారని స్పష్టం చేశారు. గ్రాండ్ మాస్టర్ గా యూసుఫ్ పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## హైదరాబాద్ రాజ్యంలో జగిత్యాల

జగిత్యాల సమీపంలోని పొలాస జగిత్యాలనుంచి 27 కిలోమీటర్ల దూరంలో గల ధర్మపురి నుండి కిందికి ప్రవహించే గోదావరి నదిని ఆనుకొని కోటిలింగాల ఉంటుంది. కోటిలింగాల, శాతవాహనుల తొలి రాజధాని. కోటిలింగాలకు తూర్పున పెద్దపల్లి దారిలో చరిత్ర ప్రసిద్ధిచెందిన పాశిగామ్ ఉంటుంది. జగిత్యాలకు పడమరన గోదావరి ఒడ్డున ఖానాపూర్, మల్లాపూర్ సమీపంలో ఏడుపాయల గోదావరినుండి బుద్ధుడిని కలిసివచ్చిన బావరి నివసించిన ప్రదేశం ఉంటుంది. ఇలా జగిత్యాల చుట్టూత శతాబ్దాల చరిత్ర కలిగిన ప్రదేశాలున్నాయి.

పాతబస్టాండు సమీపంలో ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకేచోట ఉన్నాయి. మల్టీ పర్పస్ హైస్కూలు, గవర్నమెంట్ హాస్పిటల్, కోర్టు, మున్సిపల్ ఆఫీసు, పోలీస్ స్టేషన్, తహసిల్ ఆఫీసు అన్నీ ఒకేచోట. మా చిన్నప్పుడు అంగడి బజార్ తూర్పున పొలాలు, పెరళ్లు వుండేవి. అవన్నీ ఇప్పుడు ఇళ్లయిపోయాయి.

నేను జగిత్యాల పట్టణంలో స్వాతంత్ర్యానంతరం పుట్టేనాటికి ఆనాటి హోంమినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత యూనియన్ సైన్యాన్ని పంపి 17 సెప్టెంబర్ 1948న హైదరాబాద్ రాజ్యాన్ని భారత యూనియన్‌లో ఒక రాష్ట్రంగా కలిపేశారు. దాన్ని హైదరాబాద్ రాష్ట్రంగా పిలిచారు. అప్పుడు హైదరాబాద్ రాష్ట్రంలో తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర జిల్లాలు కలిసి 16 జిల్లాలు వుండేవి. నిజామాంధ్ర పద్మశాలి మహాసభలు 1949లో జగిత్యాలలో జులైలో జరిగాయి. అదే సమయంలో చేనేత సహకార సంఘం కూడా రిజిష్టర్ చేయబడింది. మా నాన్న ఈ రెంటిలో చురుకుగా పాల్గొన్నాడు. చేనేత సహకార సంఘం కోసం 100 రూపాయలు షేరు తీసుకోవడం జరిగింది. ఆనాడు 100 రూపాయలు అంటే పెద్ద మొత్తం. నాలుగు తులాల బంగారంతో సమానం.

"స్వాతంత్ర్యానంతరం తాత్విక, సామాజిక పరిణామాల" పేరుతో ప్రచురించిన పుస్తకంలో అనేక పరిణామాలను వివరించాను. జీవితంలో అవి తెచ్చే మలుపులను "మమతలు" కథలో ప్రచురించాను. తెలంగాణ రాష్ట్రం సాధన ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రం వచ్చేదాకా ప్రతినెలా ఒక పుస్తకం తెస్తానని ప్రకటించి నలభై రెండుకు పైగా పుస్తకాలు ప్రచురించాను. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా తెలంగాణ తల్లికి రూపకల్పన చేసి జాతికి అంకితం చేశాను. "తెలంగాణ రాష్ట్ర సాహిత్య సాంస్కృతిక ఉద్యమాలు – పరిణామాలు" అనే గ్రంథంలో తెలంగాణ ప్రాంతంలోని ఉద్యమాలు – పరిణామాలు విస్తారంగా విశ్లేషించడం జరిగింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)



## దొండపాటి కృష్ణమూర్తి సంస్మరణ సభ

మధిర నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి :మాటూరుపేటలోఈరోజు జరిగిన టిడిపి సీనియర్ నాయకులు, దివంగత దొండపాటి కృష్ణమూర్తి సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించి డికే మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని పేర్కొని చిరస్మరణీయలు అని మాట్లాడినరాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మండల పార్టీ అధ్యక్షులు మార్నీడు పుల్లారావు కార్యదర్శి మాదాల నరసింహారావు ఖమ్మం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వంగాల రామకోటి రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి శ్రీమతి మేడేపల్లి రాణి వేల్పుల కొండ నాగుల వంచ శ్రీను కిశోర్ నాయకులు రామారావు రాంబాబు న్యాయవాదులు నంబూరి జనార్దన్ నెల్లూరు రవి తదితరులు పాల్గొన్నారు.

# కురుమ విద్యార్థుల ఉన్నత చదువుకు సహకరిస్తా

### సంఘం ట్రస్ట్ వైస్ చైర్మన్ దేవర రాజేశ్వర్ కురుమ



మేడిపల్లి, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) : కురుమ విద్యార్థులు ఐఎఎస్, ఐపీఎస్ చదువుకు కావాల్సిన సహాయంతోపాటు హాస్టల్ వసతి, ఖర్చులను తానే భరిస్తానని కురుమ సంఘం ట్రస్ట్ బోర్డు వైస్ చైర్మన్ దేవర రాజేశ్వర్ కురుమ హామీ ఇచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించి 74 ఏండ్లు అవుతున్న కురుమ సామాజిక వర్గం నుంచి ఒక్క ఐఎఎస్, ఐపీఎస్ స్థాయి అధికారి లేకపోవడం విచారకరం అని అన్నారు. జనగామ జిల్లా లింగాలఘణపురం గ్రామానికి చెందిన దయ్యాల సత్యనారాయణ కురుమ కుమారుడు, కురుమ ప్రముఖ సంఘసేవకులు దయ్యాల కొమురయ్య మనవడు అనిరుధ్ కురుమ నీట్‌లో ఆల్ ఇండియా 4వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా ఉప్పల్ బీరప్పస్వామి దేవాలయంలో ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షుడు రేవు కృష్టయ్య కురుమ, ప్రధాన కార్యదర్శి చౌదరపల్లి పర్వతాలు కురుమ అధ్వర్యంలో ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేశ్, గోరిగే రమేష్, పాశం యాదగిరి లు అనిరుధ్ కురుమ, ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ గోల్డ్ మెడల్ సాధించిన మదారంచిరు చరణ్ కురుమను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నీట్‌లో ఆల్ ఇండియా 4వ ర్యాంక్ సాధించిన అనిరుధ్ కురుమ, ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ గోల్డ్ మెడల్ సాధించిన మదారంచిరు చరణ్ కురుమ తల్లిదండ్రులు, గురువులను కూడా పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కురుమ సంఘం ట్రస్ట్ బోర్డు వైస్ చైర్మన్ దేవర రాజేశ్వర్ కురుమ మాట్లాడుతూ ఐఎఎస్, ఐపీఎస్ లక్ష్యంగా కురుమ విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. అందుకు అవసరమైన హాస్టల్ వసతి, ఖర్చులు తానే భరిస్తానని ఆయన చెప్పారు. ప్రభుత్వ విధానాలు రూపొందించే స్థాయికి కురమలు ఎదగాలని, అన్ని రంగాల్లో రాణించేలా చదువుకోవాలని అన్నారు. నీట్‌లో ఆల్ ఇండియా 4వ ర్యాంక్ సాధించిన అనిరుధ్‌ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విలువలతో కూడిన విద్య ఉన్నత స్థానానికి చేరుస్తుందని అన్నారు. రాజ్యాధికారం కోసం కురుమలు సంఘటితం అయి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. రాజకీయ, రాజ్యాధికారంలో భాగంగా కావాలని అన్నారు. కురుమ విద్యార్థుల కోసం రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో హాస్టల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కురుమల అభివృద్ధి తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. కురుమలు ఉన్నత స్థానానికి ఎదగాలి అంటే ఖచ్చితంగా చదువు అవసరమని, అందుకు అనుగుణంగా బాగా చదువుకోవాలని కోరారు. కురుమ యువత చదువుపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారుడు పాశం యాదగిరి కురుమ అన్నారు. కురుమ యువత ఐఎఎస్, ఐపీఎస్ సాధించాలని, అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని చెప్పారు. ఉన్నత స్థానానికి ఎదిగినప్పుడే తోటి కురుమలను చైతన్యవంతులను చేయగలమని ఆయన వివరించారు. కురుమ అణిముత్యాల అభివృద్ధికీ కురుమ సంఘం పాటుపడాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. అందుకు అనుగుణంగా విధానాలు రూపొందించాలని సూచించారు. రాజకీయ, సామాజికంగా బలం ✓డాలంటే కురుమలు, కురుమ యువత ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేశ్ అన్నారు. విద్యార్థులకు అన్ని రకాలు అండగా నిలబడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య కురుమ, రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు గొరిగే రమేశ్ కురుమ, రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ, కురుమ సంఘం నాయకులు గొరిగే కృష్ణ కురుమ,గొరిగే ఐలయ్య కురుమ, చిందం వెంకటేష్ కురుమ,శగా పెంటయ్య కురుమ, కర్రే శ్రీనివాస్ కురుమ, జూకంటి రవీందర్ కురుమ, ఒగ్గు చంద్రశేఖర్ కురుమ,నారి వెంకటేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు





కోరుట్ల,నవంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి):నవంబర్ 8న టిపిసిసి అధ్యక్షులు ఎనుమల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం రోజున హైదరాబాద్ లోని వారి స్వగృహం లో కలిసి ముందస్తు గా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తున్నదని, ఇందుకోసం యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడి పనిచేయాలని సూచించారని ,అనంతరం టీపీసీసి ప్రచార కమిటి చేర్మెన్ మాజీ ఎంపీ మధయాష్కీ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు పన్నాల అంజిరెడ్డి,ఎండీ హైమత్,సాయిని గంగారెడ్డి,ఏలేటి స్వామి రెడ్డి,జువ్వాడి నర్సింగరావు వ్యక్తి గత సహాయకులు బోధనపు నరేష్ లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కోసం పోరాడేది టియుడబ్ల్యూజెనే రాష్ట్ర కోశాధికారి మహిపాల్‌రెడ్డి



మేడిపల్లి, నవంబర్7 (ప్రజాపాలన ప్రతినిధి) జర్నలిస్టుల సమస్యల పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజె–ఐజేయు) ముందుంటుందని యూనియన్ రాష్ట్ర కోశాధికారి మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉప్పల్లోని ప్రెస్ క్లబ్ లో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎం.వెంకట్ రెడ్డి అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా జర్నలిస్టుల సంక్షేమం కోసం దృష్టి సారించాలని కోరారు. యూనియన్ బలోపేతంగా ఉన్నప్పుడే మన సమస్యలను సులభంగా పరిషరించుకోగలమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు ప్రక్రియను ఈ నెల చివరినాటికి పూర్తి చేయాలని కోరారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎం.వెంకట్ రెడ్డి కార్యదర్శి గడ్డమీది బాలరాజులు మాట్లాడుతూ కార్మిక సంఘంలో గుర్తింపు పొందాలంటే యూనియన్ సభ్యులుగా నమోదు చేసుకోవాల్సి అవసరం ఉందన్నారు. యూనియన్ బలోపేతం కోసం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలను నిర్వహించాలని సూచించారు. త్వరలోనే నియోజకవర్గాల సమావేశాల తేదీలను ప్రకటిస్తామన్నారు. రానున్న రోజుల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఉద్యమ బాటపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, జైపాల్ రెడ్డి, కోటగడ్డ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి భిక్షపతి, సహాయ కార్యదర్శులు శ్రీనివాస్, అశోక్, రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివాజీ, అక్బర్, లక్ష్మణ్, దామోదర్ రెడ్డి, బాలాజీ, జహంగీర్, ప్రసాద్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రామిరెడ్డి, నరోత్తం రెడ్డి మరియు వివిధ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రాయుడు, మురళి, ఎల్లయ్య, భూపాల్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గోసంగి కుల సంక్షేమ సంఘ సర్వసభ్యససమావేశం



రాయికల్ నవంబర్ 07, ( ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పట్టణ కేంద్రంలో గోసంగి కుల సంక్షేమ సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గోసంగి కులసంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్నిసంచార జాతులు ,కొన్ని జిల్లాలలో గోసంగి కులం పేరుతో కులధృవీకరణపత్రాలుపొందుచున్నారు మాకు వచ్చే ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేజారిపోతున్నాయని ఆవేదనవ్యక్తం చేస్తూ మాసంఘ రాష్ట్రశాఖ పిలుపు మేరకు త్వరలోనే జిల్లా మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కలమడుగు తిరుపతి,సంయుక్త కార్యదర్శి కలమడుగు మల్లేష్ కోశాదికారి కేతం గంగారాజం, లీగల్ అడ్వైసర్ అల్లే పురుషోత్తం,భూమేష్ వెంకట్,రాజేశం,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాల బలోపేతానికి కృషి చేస్తా

### కోరుట్ల జెడ్పిటిసి సభ్యురాలు దారిశెట్టి లావణ్య



కోరుట్ల, నవంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో గుడెటికాపు సంఘం ( రెడ్డిస్) నూతన సంఘ భవనంను కోరుట్ల జెడ్పిటిసి సభ్యురాలు దారిశెట్టి లావణ్య రాజేష్ ప్రారంభించారు. అనంతరం లావణ్య రాజేష్ మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సహకారంతో మండలంలో అభివృద్ధి పనులతో పాటు కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారిశెట్టి రాజేష్ ,ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, మరియు సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం చర్ల పటేల్ గూడా గ్రామానికి చెందిన వేణుగోపాల యాదవ సంఘం సభ్యులు ఈ రోజు శనివారం సాయంత్రం నిర్వహిస్తున్న సదర్ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి గారిని ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో వేణుగోపాల యాదవ సంఘం సభ్యులు జక్కుల శ్రీకాంత్, మల్లేష్ ,భాస్కర్, హరికృష్ణ ,నరేందర్, ప్రశాంత్ ,నాగేష్ నితిన్, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు గ్రామాన్ని సందర్శించిన ఆర్డిఓ వినోద్ కుమార్



కోరుట్ల,నవంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి):కల్లూరు గ్రామాన్ని ఆర్డిఓ వినోద్ కుమార్ ఆదివారం రోజున సందర్శించారు .అనంతరం ఆర్డీఓ వినోద్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు విధిగా ఓటర్ లిస్టులో పేరు నమోదు చేసుకోవలని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలియజేయవలసిందిగా , అలాగే ఓటర్ ఐడి కార్డు లో తప్పులున్న సరి చేసుకోవడానికి ఇది సదవకాశం అని తెలియజేశారని గ్రామ సర్పంచ్ వనతదుపుల అంజయ్య తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కోవిడ్ వ్యాక్సిన్ టీకా వేయించి వంద శాతం పూర్తి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం అధ్యాపకురాలు సంధ్య ,ఎంపీటీసీ లత రమేష్ ,పాల్గొన్నారు.



# రాజకీయ ఎంట్రీపై యంగ్ హీరో ఇంట్రెస్టింగ్ కామెంట్స్



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత మృతితో వచ్చిన ఉప ఎన్నికల్లో తమిళ హీరో విశాల్ పోటీ చేసేందుకు సిద్దం అయ్యాడు. ఆ సమయంలో విశాల్ చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. అయితే నామినేషన్ వేసిన తర్వాత అనూహ్యంగా అతడికి షాక్ తగిలింది. ఆ సమయంలోనే విశాల్ పూర్తి స్థాయి రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వచ్చాయి. విశాల్ సొంత పార్టీ పెట్టడం ఖాయం అనుకుంటూ ఉ ండగా అతడు సైలెంట్ అయ్యాడు. ఆ సమయంలో హడావుడి చేసిన విశాల్ రాజకీయాలపై చాలా ఆసక్తిగా ఉన్నట్లుగా క్లీయర్ గా ఆ సమయంలోనే తేలిపోయింది. కాని ఇప్పటి వరకు రాజకీయ పార్టీ గురించి ప్రస్థావించలేదు. అయిదు ఏళ్లు అవుతున్నా కూడా విశాల్ మళ్లీ ఎప్పుడు కూడా రాజకీయాల గురించి పట్టించుకున్న దాఖలాలే లేవు. తాజాగా ఈయన నటించిన ఎనిమి సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా ప్రమోషన్ సందర్బంగా మరోసారి రాజకీయాల గురించి ప్రస్థావించాడు. మళ్లీ రాజకీయాల్లోకి ఎప్పుడు ఎంట్రీ అంటూ మీడియా అడిగిన సమయంలో అతడి నుండి స్పష్టమైన సమాధానం రాలేదు. కాని రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలు లేవు అని మాత్రం చెప్పలేదు.

ఆయన మాట్లాడుతూ పూర్తి స్థాయి రాజకీయాలపై నాకు ఇప్పుడు ఆసక్తి లేదు. ప్రస్తుతం నా పూర్తి దృష్టి సినిమాలపైనే ఉంది. నేను సినిమాలు చేస్తున్న సమయంలో రాజకీయంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటాను. కాని రాజకీయాల్లోకి వెళ్లే ఉద్దేశ్యం మాత్రం ప్రస్తుతం నాకు లేదు అంటూ చెప్పుకొచ్చాడు. పైన దేవుడు అనుగ్రహించాలి.. కింద పరిస్థితులు అనుకూలించాలి అప్పుడే రాజకీయ అరంగేట్రం ఉంటుంది. ఆ పరిస్థితులు ఎప్పుడు వస్తాయో నాకు కూడా తెలియదు అన్నట్లుగా విశాల్ చెప్పుకొచ్చాడు. ఆ రెండు కలిసి వస్తే నేను నా ప్రమేయం లేకుండానే రాజకీయాల్లోకి వెళ్తానేమో అంటూ విశాల్ చెప్పుకొచ్చాడు. ఇప్పుడు పూర్తిగా సినిమాలు చేయడంపైనే దృష్టి పెట్టినట్లుగా చెప్పుకొచ్చాడు. హీరోగా నటించడంతో పాటు సినిమాలను నిర్మించడంలో కూడా బిజీగా ఉన్న విశాల్ ముందు ముందు మరిన్ని సినిమాలతో తమిళ ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేస్తానంటున్నాడు. తెలుగు లో కూడా మంచి గుర్తింపు ఉన్న విశాల్ ఇక్కడ కూడా సినిమాలు చేయాలనే ఆలోచనతో ఉన్నాడట. అది ఎప్పుడు అనేది త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# మెగాస్టార్ తో పూరీ కాంబో రెడీనా... ?



మెగాస్టార్ చిరంజీవి ఇపుడు జోరుగా సినిమాలు చేస్తున్నారు. ఆయనతో సినిమాలు తీయాలను కోరిక ఉన్న వారదందరికీ పిలిచి మరీ చాన్సులు ఇస్తున్నారు. ఆ విధంగా చూస్తే డైరెక్టర్ మెహర్ రమేష్ కోరిక తీరుతోంది. అలాగే వాల్తేర్ వీరయ్యతో బాబీ కూడా లక్కీ చాన్స్ కొట్టేశాడు. అయితే వీరి కంటే ముందు నుంచే మరో ఇద్దరు డైరెక్టర్లు మెగాస్టార్ ని డైరెక్ట్ చేయాలని చూస్తున్నారు. వారెవరోకాదు ఒకరు పూరీ జగన్నాథ్. మరొకరు త్రివిక్రమ్. పూరీ అయితే రెండు దశాబ్దాలుగా టాలీవుడ్ లో తనదైన శైలిలో సినిమాలు తీస్తూ వస్తున్నాయి. రామ్ చరణ్ డెబ్యూ మూవీని డైరెక్ట్ చేయగలిగిన పూరీకి మెగా చాన్స్ మాత్రం ఎందుకో దక్కడంలేదు. అప్పట్లో అంటే చాన్నాళ్ళ క్రితమే మెగాస్టార్ కోసం ఆటో జానీ అనే ఒక సబ్జెక్ట్ ని రెడీ చేసి పెట్టుకున్నాడు పూరీ. అయితే ఏ రీజన్ వల్లనో ఆ ప్రాజెక్ట్ ఆగింది. ఇక మెగాస్టార్ తో ఈ కాంబో సెట్ అవదేమో అని అంతా భావిస్తున్న వేళ మళ్ళీ పూరీలో ఆశలు మొగ్గతొడుగుతున్నాయట. లేటెస్ట్ గా వాల్తేర్ వీరయ్య మూవీ ఓపెనింగ్ కి పెద్ద ఎత్తున డైరెక్టర్స్ కమ్యూనిటీ అంతా అటెండ్ అయింది. అందులో పూరీ జగన్నాథ్ కూడా ఉన్నారు. అంటే కచ్చితంగా పూరీతో మెగా మూవీ ఒకటి ప్లాన్ చేయడం ఖాయమనే అంటున్నారు. ఇక మరో డైరెక్టర్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఆయన కూడా మెగాస్టార్ ని డైరెక్ట్ చేయాలని చాలా ఉ బలాటపడుతున్నారు. అయితే చాన్స్ రావడంలేదు. వరసబెట్టి యాక్షన్ మాస్ మూవీస్ చేస్తున్నా మెగాస్టార్ త్రివిక్రమ్ మార్క్ కామెడీ జానర్ లో ఒక మూవీ కూడా చేస్తారని టాక్ అయితే ఉంది. మొత్తానికి ఈ ఇద్దరు డైరెక్టర్లకు కూడా మెగా పిలుపు వస్తుందనే అంతా అంటున్నారు. సో ఈ రెండు కాంబోలూ కూడా కుదిరితే మాత్రం ఫ్యాన్స్ కి పండుగే.

# నా పేరును నేనే మార్చుకున్నాను: అనుష్క



అనుష్క.. తెలుగు తెరపై అందాలు వెదజల్లే పాలపుంత. ఏ శిల్పకారుడు చెక్కలేని సౌందర్యం .. ఏ చిత్రకారుడు గీయలేని లావణ్యం ఆమె సొంతం. గడుసైన ఆమె కళు గారడీ చేస్తాయి .. కొంటె చూపులు గమ్మత్తు చేస్తాయి. తెరపైకి అనుష్క వస్తుంటే .. మబ్బుల గుంపుల మధ్యలో నుంచి చందమామ వస్తున్నట్టుగా ఉంటుంది. పండుగలన్నీ ఒక్కసారిగా పరిగెత్తుకు వస్తున్నట్టుగా ఉ ంటుంది. తెరపై అనుష్కను మొదటిసారి చూసిన కుర్రాళ్లు ఇలాంటి అమ్మాయి ఊరికొక్కరున్నా ఎంత బాగుండునో కదా అనుకుని ఉసూరుమన్నారు. అంతగా యూత్ హృదయాలను హోల్ సేల్ గా దోచేసిన అనుష్క పుట్టినరోజు నేడు. చాలామంది ఆమె విషయంలో ఒక మాట అనుకుంటూ ఉంటారు. ఆమె అసలు పేరు అనుష్క .. ముద్దుపేరు స్వీటీ అనే అనుకుంటూ ఉంటారు. కానీ ఆమె అసలు పేరే స్వీటీ అని తెలిసినప్పుడు ఆశ్చర్యం కలుగకమానదు. సాధారణంగా రాజమౌళితో సహా చాలామంది అనుష్కను ఆయా సినిమా వేదికలపై 'స్వీటీ' అనే పిలుస్తూ ఉ ంటారు. దాంతో అంతా అది ఆమె నిక్ నేమ్ అనుకున్నారు .. ఆమెతో ఉన్న చనువు కారణంగా అలా పిలుస్తున్నారని భావించారు. కానీ ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో అనుష్క మాట్లాడుతూ తన అసలుపేరే స్వీటీ అని చెప్పుకొచ్చారు. "నేను ఇంటర్లో అడ్మిషన్ తీసుకునేటప్పుడు నా పేరు స్వీటీ అని రాస్తే .. 'ముద్దు పేరు బాగుంది .. అసలు పేరు రాయమ్మా' అని అక్కడున్నవారు అనడంతో నాకు ఎలాగో అనిపించింది. ఇక సినిమాల్లోకి వచ్చాక సెట్లో నన్ను స్వీటీ అని పిలవడానికి కొంతమంది ఇబ్బంది పడటంతో నేను నా పేరును మార్చుకోవాలని అనుకున్నాను. బాగా ఆలోచించి అనుష్క అనే పేరును నేనే పెట్టుకున్నాను. ఇలా నా పేరును నేనే పెట్టుకునే అవకాశం నాకే దక్కింది" అంటూ ఆమె నవ్వేశారు. "అయితే అనుష్క అనే పేరును నేను పెట్టుకున్నప్పటికీ ఆ పేరుతో ఎవరైనా పిలిస్తే పలకడమనేది ఏడాదికి గాని నాకు అలవాటు కాలేదు'' అని ఆమె అన్నారు. అనుష్క కెరియర్ ను పరిశీలిస్తే తెలుగులో ఆమె చాలామంది దర్శకులతో పనిచేశారు. వాళ్లలో ఆమె కెరియర్ ను మలుపు తిప్పిన దర్శకులుగా పూరి .. రాజమౌళి .. కోడి రామకృష్ణ .. గుణశేఖర్ కనిపిస్తారు. అనుష్కను పరిచయం చేసిన ఘనత పూరి ఖాతాలోకి వెళు తుంది. 'విక్రమార్కుడు'తో తొలి హిట్ ను ఇచ్చిన రాజమౌళి 'బాహుబలి'తో ఆమెను తిరుగులేని స్టార్ ను చేశారు. ఇక నాయిక ప్రధానమైన పాత్రలలో ఆమె తరువాతనే ఎవరైనా అనే బలమైన అభిప్రాయాన్ని 'అరుంధతి' కలిగించింది .. అందుకు కారకులు కోడి రామకృష్ణ. అనుష్క చారిత్రక పాత్రలలోను చక్కగా ఒదిగిపోతుం దనే విషయాన్ని 'రుద్రమదేవి' సిని మాతో గుణశేఖర్ నిరూపించారు. ఇలా అనుష్క అంచలంచెలుగా ఎది గారు .. ఆమె ఈ తరానికి దొరికిన వరమని అందరితో అనిపించారు.

# కరోనాతో కష్టాల్లో ఉన్న సినిమాకు మరో కష్టం




కరోనా వల్ల సినిమా పరిశ్రమ ఎంతగా నష్టపోయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని వేల కోట్ల నష్టం వాటిల్లింది. వందల సినిమాలు విడుదల ఆగిపోయాయి. మన దేశంలో పరిస్థితి మరీ దారుణం. దాదాపు ఏడాదిన్నర కాలం పాటు థియేటర్లు సరిగ్గా రన్ అవ్వలేదు. సౌత్ లో కాస్త సందడి కనిపించినా బాలీవుడ్ లో మాత్రం గత ఏడాది మార్చి నుండి ఈ ఏడాది అక్టోబర్ వరకు సినిమాల విడుదల ముచ్చటే లేదు. బాలీవుడ్ కు చెందిన పలు పెద్ద సినిమాలు విడుదల ఆగిపోయాయి. కొన్ని సినిమాలను మాత్రం ఓటీటీ ద్వారా విడుదల చేశారు. బాలీవుడ్ పై కరోనా ప్రభావం తీవ్రంగానే కనిపించింది. కరోనా కష్టాల నుండి మెల్ల మెల్లగా బయట పడుతున్నాం అనుకుంటున్న సమయంలో బాలీవుడ్ సినిమాలకు మరో కష్టం వచ్చి పడింది. అది రైతుల రూపంలో రావడం చర్చనీయాంశం అయ్యింది. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సిందిగా ఉత్తర భారత ప్రజలు కొన్ని నెలలుగా ఆందోళనలు చేస్తున్నారు. కరోనా సమయంలో కూడా వారి ఆందోళనలు కొనసాగిన విషయం తెల్సిందే. వారి ఉద్యమం మరింత తీవ్రతరం చేసే క్రమంలో సినిమాల ప్రదర్శణ నిలిపి వేస్తున్నట్లుగా ప్రకటించారు. సుదీర్ఘ కాలం తర్వాత బాలీవుడ్ నుండి పెద్ద సినిమాగా సూర్యవంశీ విడుదల అయ్యింది. ఆ సినిమా కు మంచి టాక్ వచ్చి పాజిటివ్ వసూళ్లు దక్కించుకుం టున్న సమయంలో రైతు ఉద్యమం ప్రభావం ఆ సినిమాపై పడింది. రైతు ఉద్యమాలకు మద్దతు ఇవ్వని హీరోల సినిమాలను పంజాబ్ తో పాటు ఇతర ఉత్తర భారత రాష్ట్రాల్లో ఆడనిచ్చేది లేదు అంటూ రైతు ఉ ద్యమ నాయకులు చెబుతున్నారు. పంజాబ్ లోని సూర్యవంశీ సినిమా ప్రదర్శితం అవుతున్న థియేటర్ల వద్ద రైతులు ఆందోళనకు దిగారు. అక్కడ ప్లెక్సీలు మరియు పోస్టర్లను చించి సినిమాకు వ్యతిరేకంగా మరియు కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. సూర్యవంశీకి మంచి వసూళ్ల వస్తున్నాయి అనుకుంటున్న సమయంలో రైతుల ఉద్యమం వల్ల భారీ నష్టం పడబోతుంది. కేవలం అక్షయ్ కుమార్ సినిమా అనే కాకుండా ముందు ముందు రాబోతున్న ప్రతి ఒక్క సినిమాకు కూడా ఇదే విధంగా ట్రీట్ మెంట్ ఉంటుంది అన్నట్లుగా రైతులు అంటున్నారు. రైతులు ఇబ్బంది పడుతున్న ఈ సమయంలో సినిమాలు ఎవరు కోరుకోవడం లేదని వారు అంటున్నారు. మా సమస్యల పరిష్కారం పూర్తి అయ్యే వరకు సినిమాలు విడుదల చేయవద్దని.. ఒక వేళ విడుదల చేసినా అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు. గత 20 నెలలుగా బాలీవుడ్ సినిమాలు విడుదల అవ్వడం లేదు. ఇప్పుడిప్పుడే విడుదలకు రెడీ అవుతున్న సమయంలో ఈ పరిస్థితి ఏంటీ అంటూ బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ జుట్టు పీక్కుంటున్నారు. డిసెంబర్ లో బాలీవుడ్ నుండి పలు పెద్ద సినిమాలు రాబోతున్నాయి. వాటి పరిస్థితి ఏంటో తల్చుకుంటేనే భయంగా ఉందని భయ్యర్లు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.

# క్రతినా - విక్కీ' పెళ్లి డేట్ ఫిక్స్ ?



హీరోయిన్ కత్రినా కైఫ్ యంగ్ హీరో విక్కీ కౌశల్ తో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. అయితే, ఈ లవ్ బర్డ్స్ త్వరలోనే పెళ్లితో ఒకటి కాబోతున్నారని గత కొన్ని రోజులుగా రూమర్స్ బాగా వినిపిస్తున్నాయి. తాజాగా వీరి పెళ్లికి సంబంధించిన ఒక డేట్ కూడా ప్రచారంలోకి వచ్చింది. ఇంతకీ పెళ్లి డేట్ ప్పుడంటే.. డిసెంబర్ 7వ తేదీ అట. రాజస్థాన్‌లో ఓ రిసార్ట్ లో వీరి పెళ్లి అంగరంగ వైభవంగా జరగనుందని తెలుస్తోంది. కాకపోతే తమ పెళ్లి గురించి ఎక్కడా బయటకు పొక్కకుండా ఈ హీరో హీరోయిన్లు ఇద్దరూ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారట. పైగా వీరి పెళ్లికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు కూడా ఇప్పటికే జరిగిపోతున్నాయట. కాకపోతే వీళ్ళు మాత్రం తమ పెళ్లి వార్తను చాలా రహస్యంగా ఉంచుతున్నారట. అందుకే ఇంకా వెడ్డింగ్ ఇన్విటేషన్స్ కూడా ఎవరికీ పంపలేదని టాక్ నడుస్తోంది



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989